teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 171 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 19 డిసెంబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## గ్రూప్-3 ఫలితాలు విడుదల

- 1,370 మంది అభ్యర్థుల ఎంపిక
- అధికారిక వెబ్‌సైట్‌లో ర్యాంకుల జాబితా
- ఈ మేరకు టీజీపీఎస్సీ వెల్లడి

05




### ఇకపై యూట్యూబ్ లో
## ఆస్కార్ వేడుకలు

గూగుల్‌తో అకాడమీ మెగా డీల్

2029 నుండి 2033 వరకు ఒప్పందం

.. వివరాలు 2లో

### రాష్ట్ర ప్రభుత్వానికి
# హైకోర్టు ఫైన్

## 20 ఏళ్లుగా పెండింగ్ పిటిషన్లపై పెనాల్టీ విధింపు

- ప్రతి పిటిషన్‌కు రూ. 5 వేల చొప్పున జరిమానా
- చివరి అవకాశం వృథా.. ధర్మాసనం అసహనం
- సర్కార్ సమాదానానికి హైకోర్టు డెడ్ లైన్

వివరాలు 2లో

*తెలంగాణ ప్రభుత్వానికి రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు బిగ్ షాకిచ్చింది. ఈ మేరకు గత 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేయకపోవడంతో ధర్మాసనం సీరియస్ అయింది. ఈ క్రమంలోనే దేవాదాయ శాఖ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీవో 45పై దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాల విచారణ సందర్భంగా కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది.*






## మెడికల్ షాపులపై ఉక్కుపాదం

- రాష్ట్ర వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు
- 63 షాపులకు డ్రగ్ కంట్రోల్ శాఖ నోటీసులు
- లైసెన్సుల రద్దుకు రంగం సిద్ధం
- ఫిర్యాదుల కోసం క్యూఆర్ కోడ్ విధానం



02




## తెలంగాణలో ప్రజాస్వామ్యం ఖూనీ

తండ్రి తెచ్చిన చట్టాన్ని రాహుల్ విస్మరించారు

రాహుల్, రేవంత్‌లపై బండి సంజయ్ నిప్పులు

.. వివరాలు 2లో

### ముగిసిన పల్లె పోరు
## ఎన్నికల కోడ్



పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తి

కీలక ప్రకటన చేసిన ఎలక్షన్ కమిషన్

మరణించిన అధికారుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా

02




# ఢిల్లీ పార్టీలు... దొందూ దొందే

### సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేయడంలో రెండు ఒక్కటే
### ఉపాధి హామీలో గాంధీ పేరు తొలగింపు అమానుషం
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు

పథకాల పేరు మార్చి వాటిని పూర్తిగా పాతరేయడంలో కాంగ్రెస్ బీజేపీ "దొందూ దొందే" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.

హైదరాబాద్, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తీసేయడం క్షమించరాని నేరం అని, పల్లె ప్రజలకు ఉపాధి కల్పించే పథకం గొంతుకోసిన బీజేపీ విధానాలు అత్యంత ఆక్షేపణీయం అని అన్నారు. జాతిపిత పేరును తొలగించిన బీజేపీకి అసలు జాతీయ పార్టీ అని చెప్పుకునే నైతిక హక్కు లేనే లేదన్నారు. అయితే

మిగతా 2 లో

## ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై అసెంబ్లీలో చర్చ




- సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన
- మున్సిపల్, జడ్పీటీసీ ఎన్నికలపై ప్రభుత్వం దృష్టి
- వచ్చే నెలలోనే ఎన్నికలకు వెళ్లనున్నట్లు జోరుగా చర్చ

హైదరాబాద్, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలు పూర్తి కావడంతో ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై జోరుగా చర్చ జరుగుతోంది. పంచాయతీ ఎన్నికల్లో ఫుల్ జోష్ మీదున్న కాంగ్రెస్ పార్టీ ఇదే ఊపులో మిగతా


మిగతా 2 లో



## ప్రజా సేవకులుగా గుర్తింపు పొందండి

- ఐఏఎస్ అధికారులకు భట్టి విక్రమార్క పిలుపు
- బాధ్యత, వివేకం, విచక్షణతో వ్యవహరించాలి
- పొరపాటు ఒకరి జీవితాన్ని ప్రభావితం చేస్తుందని హెచ్చరిక

02



## నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపు

హైదరాబాద్‌లో కలకలం

ఉరుకులు పరుగులు పెట్టిన పోలీసులు

నిలిచిపోయిన కోర్టు కార్యకలాపాలు



హైదరాబాద్, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపు వచ్చింది. కోర్టులో బాంబు పెట్టామంటూ గుర్తుతెలియని వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు. గురువారం

మిగతా 2 లో

## బహిరంగ ఫిరాయింపులు కనిపించడం లేదా..?

"స్పీకర్ గడ్డం ప్రసాద్ రాజీనామా చేయాలి"

ఢిల్లీ వేదికగా కేఏ పాల్ సంచలన డిమాండ్

ఓటుకు నోటు' కేసు నిందితులు ముఖ్యమంత్రా..!

ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటని వ్యాఖ్య

02



## రేషన్ ఈ-కేవైసీపై ఆందోళన




క్లారిటీ ఇచ్చిన సివిల్ సప్లై కమిషనర్

గడువు లేదు కానీ.. తప్పనిసరి

ప్రజలకు అవగాహన కల్పించాలి

అధికారులకు ఆదేశాలు జారీ

05


# రాష్ట్ర ప్రభుత్వానికి "హైకోర్టు" ఫైన్




హైదరాబాద్, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వానికి రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు బిగ్ షాకిచ్చింది. ఈ మేరకు గత 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేయకపోవడంతో ధర్మాసనం సీరియస్ అయింది. ఈ క్రమంలోనే దేవాదాయ శాఖ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీవో 45పై దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాల విచారణ సందర్భంగా కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. కాగా, 2006 నుంచి ఈ పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి రెస్పాన్స్ రాకపోవడాన్ని చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్ ధర్మాసనం తప్పుబట్టింది. గత అక్టోబర్‌లో ఇచ్చిన లాస్ట్ ఛాన్స్‌ను కూడా సర్కారు వినియోగించుకోకపోవడంతో ప్రతి పిటిషన్‌కు రూ.5 వేల చొప్పున పెనాలిటీ విధించింది. వచ్చిన మొత్తాన్ని రాష్ట్ర న్యాయసేవా ప్రాధికార సంస్థకు చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. అదేవిధంగా అన్ని పిటిషన్లకు కౌంటర్ దాఖలు చేయడానికి జనవరి 9 వరకు తుది గడువును ఇస్తూ చీఫ్ జస్టిస్ ధర్మాసనం స్పష్టం చేసింది.

## తెలంగాణలో ప్రజాస్వామ్యం ఖూనీ





హైదరాబాద్, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ప్రజాస్వామ్యం కళ్లముందే హత్యకు గురవుతోందని కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లు కొట్టివేయడంతో వారు ఎలాంటి శిక్ష లేకుండా తప్పించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. గురువారం బండి సంజయ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. పార్టీ ఫిరాయింపులను అడ్డుకునేందుకు రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన చట్టాన్నే ఆయన కుమారుడు రాహుల్ గాంధీ పట్టించుకోలేదని బండి సంజయ్ విమర్శించారు. ఈ బిల్లు నిన్నే కాదు, గత ఏడాదే కాదు, ఏడు సంవత్సరాల ముందే రావాల్సింది, ఎందుకంటే అప్పటికే నష్టం చాలా లోతుగా జరిగింది అని రాజీవ్ గాంధీ మాటలను బండి సంజయ్ గుర్తుచేశారు. దశాబ్దాలు గడిచినా, ఆ చట్టాన్ని అమలు చేయాల్సిన సమయంలో రాహుల్ గాంధీ విఫలమయ్యారు అని పేర్కొన్నారు. ప్రజల్లో రాజ్యాంగం గురించి మాట్లాడే రాహుల్ గాంధీ, తెలంగాణలో మాత్రం దానినే హతమార్చారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి, జైపాల్ రెడ్డి వారసత్వం గురించి మాట్లాడటం మరింత నిస్సిగ్గుతనమని బండి సంజయ్ విమర్శించారు. జనతా పార్టీ తరఫున మహబూబ్‌నగర్ ఎంపీగా ఉన్న జైపాల్ రెడ్డి, పార్టీ ఫిరాయింపుల విషయంలో స్పీకర్‌కు అధికారం ఇవ్వడం వల్ల అది పాలక వర్గానికి అపారమైన శక్తిని ఇస్తుంది అని అప్పుడే హెచ్చరించారని ఆయన గుర్తుచేశారు. ఆ హెచ్చరిక అక్షరాలా నేడు తెలంగాణలో నిజమైందని అన్నారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇద్దరూ తమ తమ రాజకీయ వారసత్వాలను నిలబెట్టుకోలేకపోయారని, ప్రజల ఆశలను మరింతగా ద్రోహం చేశారని బండి సంజయ్ విమర్శించారు. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ పవిత్రత నటించడం హాస్యాస్పదమని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణలో పార్టీ ఫిరాయింపులను సంస్థాగతంగా ప్రోత్సహించారని, రేవంత్ రెడ్డి అదే సంస్కృతిని మరింత దూకుడుగా కొనసాగిస్తున్నారు అని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, రాహుల్ గాంధీ కలిసి ప్రజాస్వామ్యాన్ని హతమార్చి, పార్టీ ఫిరాయింపు దారులను కాపాడారని ఆరోపించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు సరైన సమయంలో తగిన బుద్ధి చెబుతారని ఆయన ట్వీట్ ద్వారా హెచ్చరించారు.

## బహిరంగ ఫిరాయింపులు కనిపించడం లేదా..?



తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ రాజీనామా చేయాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కే ఏ పాల్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించినా పార్టీ ఫిరాయించలేదని స్పీకర్ నిర్ణయించడం షాక్ కి గురి చేసిందన్నారు. స్పీకర్ కి కళ్ళు కనిపించడం లేదా? అని సెటైర్లు వేశారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మొదట హైకోర్టులో పిటిషన్ వేసింది తనే అని అన్నారు. దానం నాగేందర్ కూడా పార్టీ ఫియంరాయించలేదని చెబుతారా? అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు పై స్పీకర్ కి గౌరవం లేదా? అని ఫైర్ అయ్యారు. బహిరంగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారని ఆరోపించారు. స్పీకర్‌కు చట్టం తెలుసా స్పీకర్ నిర్ణయం సిగ్గు చేటు అని విమర్శించారు. 2015 లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కొనుగోలు చేసేందుకు ప్రయత్నించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు సీఎం అయ్యారన్నారు. ఓటుకు నోటు కేసులో ఉన్నవారు ఇప్పుడు ముఖ్యమంత్రులుగా ఉన్నారని అన్నారు. 10 ఏళ్లుగా విచారణ కొనసాగుతుందని, ఇది ప్రజాస్వామ్యానికి సిగ్గు చేటన్నారు. పార్టీ ఫిరాయింపులపై తన పోరాటం కొనసాగుతుందని వెల్లడించారు.

## మెడికల్ షాపులపై ఉక్కుపాదం



హైదరాబాద్, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ షాపులపై తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆకస్మిక తనిఖీలు చేసింది. కోడైన్ కలిగిన దగ్గు సిరప్స్ అక్రమ విక్రయాలపై దృష్టి పెట్టింది. ఆల్ప్రాజోలామ్, ట్రామడాల్, జోల్పిడెమ్, నైట్రాజెపామ్ టాబ్లెట్లను ముఖ్యంగా తనిఖీ చేశారు. టైడాల్, టాపెంటడాల్ వంటి నొప్పి నివారణ మందులపై ఫోకస్ చేశారు. మెఫెంటెర్మిన్, అట్రాక్యూరియం బెసిలేట్ ఇంజెక్షన్ల విక్రయాలపై తనిఖీలు చేశారు. తనిఖీల్లో 63 మెడికల్ షాపుల్లో లోపాలను గుర్తించారు. లైసెన్సు సస్పెన్షన్, రద్దుకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మెడికల్ షాపుల్లో కొన్న మందులు వికటించినా, సైడ్ ఎఫెక్ట్స్ వచ్చినా ఇకపై ప్రజలు సులభంగా ఫిర్యాదు చేయవచ్చు. దీనికోసం రాష్ట్రంలోని అన్ని మెడికల్ షాపుల్లో తప్పనిసరిగా క్యూఆర్ కోడ్, టోల్ ఫ్రీ నంబర్లను అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని మెడికల్ షాపుల యజమానులను తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) ఇప్పటికే ఆదేశించింది. మెడికల్ షాపులో ఉండే పీవీపీఐ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలి లేదా అక్కడ బోర్డుపై ఉన్న 1800 1803024 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి మందు పేరు, వచ్చిన సైడ్ ఎఫెక్ట్స్ వివరాలు తెలియజేయాలి. ఇలా చేయడం వల్ల ఆ మందు నాణ్యతపై అధికారులకు సమాచారం అందుతుంది. తద్వారా భవిష్యత్తులో ఇతరులకు ఆ మందు వల్ల హాని కలగకుండా డీసీఏ చర్యలు తీసుకుంటుంది.

## ప్రజా సేవకులుగా గుర్తింపు పొందండి



హైదరాబాద్, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): ప్రజలు మిమ్మల్ని ఒక అధికారిగా మాత్రమే కాకుండా ప్రజాసేవకుడిగా గుర్తుపెట్టుకోవడం వల్లనే సివిల్ సర్వీసెస్ హోదాకు న్యాయం చేయగలిగిన వారుగా నిలిచిపోతారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సర్వీసెస్ అధికారులు 10 వారాల శిక్షణ కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు డిప్యూటీ సీఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రతిరోజు కార్యాలయాన్ని వదిలి వెళ్లే ముందు మిమ్ములని మీరు ఒక ప్రశ్న వేసుకోండి. మీ పని ద్వారా ఎవరి జీవితంలో అయినా ఒక మంచి మార్పు, గౌరవాన్ని తీసుకువచ్చిందా ప్రశ్నించుకోండి? అవును అని సమాధానం వస్తే ఆరోజు మీరు ఎంత కఠినపరిస్థితుల్లో విధి నిర్వహణ చేసినా మీరు విజయం సాధించినట్టే అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. నిజాయితీతో సేవ చేయండి ధైర్యంగా నిర్ణయాలు తీసుకోండి మానవత్వంతో వ్యవహరించండి నాయకత్వంతో ముందుకు సాగండి అని శిక్షణలో ఉన్న అధికారులకు భట్టి విక్రమార్క సూచనలు చేశారు. కఠినమైన శిక్షణా కార్యక్రమం ముగిసిపోయి బాధ్యత, వివేకం, విచక్షణ, ప్రజా విశ్వాసంతో కూడిన కొత్త ఆరంభాన్ని అందిస్తోందని డిప్యూటీ సీఎం అన్నారు. అనేక రాష్ట్రాల నుంచి వచ్చిన 203 మంది అధికారులు ఈ కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు అందరికీ డిప్యూటీ సీఎం అభినందనలు తెలిపారు. ఇక్కడకు అందరూ ఇంజినీర్లు, వైద్యులు, ఆర్థిక నిపుణులు, న్యాయవాదులు, సాంకేతిక నిపుణులుగా వచ్చారు. ఇక్కడ నుంచి అత్యున్నత స్థాయి గుర్తింపు, గౌరవంతో బయటకు వెళుతున్నారు. ప్రతిభకు, అర్హతలకు అనేక అవకాశాలు ముందున్నాయని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ రోజు కేవలం ఆనందపడే కార్యక్రమం మాత్రమే కాదు. ఇక్కడనుంచి బాధ్యతలు, బదిలీలు, క్లిష్టమైన సమస్యలు, ప్రజలకు సంబంధించిన ఫైళ్లు ఉంటాయి. సరైన సమయంలో స్పందించాల్సిన అంశాలు ఉంటాయి. విధి నిర్వహణలో నిర్లక్ష్యంతో తీసుకునే ఒక నిర్ణయం ఒకరి జీవితాన్ని ఏళ్లపాటు ప్రభావితం చేస్తుంది. అందువల్ల నిబద్ధతతో విధి నిర్వహణ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ వైస్ ఛైర్ పర్సన్ శాంతకుమారి పాల్గొన్నారు.

## ముగిసిన "పల్లె పోరు" ఎన్నికల కోడ్

హైదరాబాద్, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగియడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేసింది. గురువారం సాయంత్రం 5 గంటలకు ఎన్నికల కోడ్ ముగిసిందని తెలిపింది. ఎన్నికల నిర్వహణకు సహకరించిన ప్రభుత్వానికి ధన్యావాదాలు తెలిపారు. ఎన్నికల కోడ్ సమర్థంగా అమలు చేసిన అధికారులకు ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రాణికుముదిని అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన ఇద్దరు అధికారుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదుకుంటామని తెలిపారు. ఎక్స్ గ్రేషియా కోసం కలెక్టర్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు.

## ఇకపై యూట్యూబ్‌లో ఆస్కార్ వేడుకలు

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 'ఆస్కార్' లవర్స్‌కు అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ గుడ్ న్యూస్ చెప్పింది. ఈ మేరకు 2029 నుంచి 2033 వరకు ఆస్కార్ వేడుకలు ఎక్స్‌క్లూసివ్‌గా యూట్యూబ్‌లో స్ట్రీమ్ కానున్నాయి. గూగుల్‌కు చెందిన యూట్యూబ్‌తో అకాడమీ మల్టీ ఇయర్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం ఆస్కార్ వేడుకను మాత్రమే కాకుండా రెడ్ కార్పెట్ ప్రీ-షో, బిహైండ్-ది-సీన్స్ కంటెంట్, గవర్నర్స్ అవార్డ్స్, నామినేషన్స్ అనౌన్స్‌మెంట్, నామినీస్ లంచన్, స్టూడెంట్ అకాడమీ అవార్డ్స్, సైంటిఫిక్ అండ్ టెక్నికల్ అవార్డ్స్ వంటి ఇతర కార్యక్రమాలను కూడా ఆస్కార్స్ యూట్యూబ్ ఛానల్‌లో అందుబాటులోకి తీసుకొస్తుంది. ఈ సందర్భంగా అకాడమీ సీఈఓ బిల్ క్రామర్, ప్రెసిడెంట్ లినెట్ హావెల్ టేలర్‌లు మాట్లాడుతూ యూట్యూబ్‌తో ఈ భాగస్వామ్యం ఆస్కార్‌లను ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రేక్షకులకు చేరువ అవుతుందని అన్నారు. తమ మెంబర్స్, సినిమా సమాజానికి ఇది ఒక గొప్ప లాభమని అన్నారు. మరోవైపు యూట్యూబ్ సీఈఓ నీల్ మోహన్ మాట్లాడుతూ ఆస్కార్‌లు కథలు చెప్పడం, కళాత్మకతను గౌరవించే ముఖ్యమైన సాంస్కృతిక సంస్థ అని అన్నారు. ఈ భాగస్వామ్యం కొత్త తరం సృజనాత్మకత, సినిమా ప్రేమికులను ప్రేరేపిస్తుందని తెలిపారు. తాజా ఒప్పందంతో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌ల ఆధిపత్యం మరింత బలోపేతం అవుతుందని అని అన్నారు. భవిష్యత్తులో ఆస్కార్ వేడుక చాలా మందికి చేరువ అవుతుందని భావిస్తున్నామని యూట్యూబ్ సీఈఓ నీల్ మోహన్ అన్నారు.

## ఢిల్లీ పార్టీలు.. దొందూ దొందే




మొదటి పేజీ తరువాయి

దీనిపై గగ్గోలు పెడుతున్న కాంగ్రెస్ మరి తెలంగాణలో చేస్తున్నదేంటి అని నిలదీశారు. పార్టీల పేర్లతో సంబంధం లేకుండా 5 రూపాయలకే పేదల కడుపు నింపే "అన్నపూర్ణ క్యాంటీన్ల" పేరును "ఇందిరమ్మ క్యాంటీన్లు" గా మార్చడం. కాంగ్రెస్ చేసిన చిల్లర రాజకీయం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన "బతుకమ్మ చీరలను" మధ్యలో నిలిపేసి చేనేత కార్మికుల పొట్ట కొట్టి చివరికి ఇందిరమ్మ చీరలు అని రాజకీయ రంగు పులమడం దుర్మార్గం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఆత్మగౌరవ చిహ్నమైన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి "కాంగ్రెస్ తల్లి"ని నెత్తిన రుద్దడం దుర్మార్గం కాదా? అని ప్రశ్నించారు. దేశ చరిత్రలోనే తొలిసారి కేసీఆర్ మానస పుత్రిక అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించిన రైతుబంధు పథకాన్ని రైతు భరోసాగా మార్చి ఎక్కువిస్తామని అసలుకే ఎసరు పెట్టడం దుర్మార్గం కాదా అని విమర్శించారు. కేసీఆర్ కిట్‌ను, న్యూట్రీషన్ కిట్లను మధ్యలో నిలిపేసి నిర్వీర్యం చేయడం కాంగ్రెస్ దుర్మార్గం కాదా? ఎన్నో అవార్డులు అందుకున్న పల్లె ప్రగతి పథకాన్ని పచ్చదనం స్వచ్ఛదనంగా మార్చి పైసా ఇవ్వకుండా దగా చేయడం దుర్మార్గం కాదా? అని ప్రశ్నించారు. హరితహారాన్ని వనమహోత్సవంగా మార్చి నర్సరీలను ఎండగొట్టడం దుర్మార్గం కాదా ? అని ప్రశ్నించారు. ప్రజలకు మంచి చేసే పథకాలను పేర్లు మార్చి మొత్తానికే పాతరేయడం కాంగ్రెస్, బీజేపీలకు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. కానీ వైఎస్సార్ ప్రారంభించిన "ఆరోగ్యశ్రీ"ని అదే పేరుతో పదేళ్లపాటు కొనసాగించి విశాల దృక్పథాన్ని చాటిచెప్పింది బీఆర్ఎస్ అని కొనియాడారు. అటు కాంగ్రెస్ అయినా ఇటు బీజేపీ అయినా ఈ రెండు ఢిల్లీ పార్టీలు సంకుచిత రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అని విమర్శించారు. కేవలం పథకాల పేర్లు మార్చి ప్రజలను ఏమార్చే కుట్రలు తప్ప దేశ ముఖచిత్రాన్ని, ప్రజల బతుకు చిత్రాన్ని మార్చాలన్న సోయి ఏమాత్రం లేని ఈ సన్నాసి పార్టీల చేతిలో 150 కోట్ల భారతం నలిగిపోతోంది. అని గురువారం ఎక్స్ వేదికగా తెలిపారు.

## ఎంపీటీసీ, జడ్పీటీసీ "ఎన్నికలపై అసెంబ్లీలో చర్చ"

మొదటి పేజీ తరువాయి

స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధం అవుతోందని, అన్నీ కుదిరితే జనవరిలో ప్రభుత్వం ఈ ఎన్నికలకు పోవచ్చనే టాక్ రాజకీయ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల నిర్వహణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి ఈ ఎన్నికల నిర్వహణలో తొందరలోనే అసెంబ్లీ సమావేశం నిర్వహించి అందరి అభిప్రాయం తీసుకుంటామన్నారు. ఈ ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రతిపక్షాలకు కూడా అవకాశం ఇస్తామన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశం ఉన్నందునా భవిష్యత్ కార్యాచరణ ఏంటి అనేది ప్రతిపక్షాలతో అసెంబ్లీలో ప్రజాస్వామిక పద్ధతిలో చర్చించి ఓ నిర్ణయానికి వస్తామన్నారు.

## నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపు

మొదటి పేజీ తరువాయి

ఉదయం 11.30 గంటల ప్రాంతంలో బెదిరింపు మెయిల్‌ను పంపారు. ఈరోజు రెండు గంటల సమయంలో కోర్టును పేల్చివేస్తామంటూ దుండగులు ఆ మెయిల్‌లో పేర్కొన్నారు.

దాంతో కోర్టులో ఉన్న వారిని పోలీసులు బయటకు పంపించారు. కోర్టు హాల్స్ మొత్తం కాళీ చేపించారు. బాంబు బెదిరింపుతో ఒక్కసారిగా అలర్ట్ అయిన పోలీసులు. వెంటనే బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ టీం రంగంలోకి దిగి తనిఖీలు చేపట్టారు. కోర్టు ఆవరణలో అణువణువూ గాలిస్తున్నారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి పేలుడు పదార్థాలు లభించినట్లు అధికారిక సమాచారం లేదు. కాగా గురువారం జరగాల్సిన అన్ని కోర్టు కార్యకలాపాలను ప్రస్తుతానికి పోలీసులు నిలిపివేసినట్టు సమాచారం.

# జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన

## వైజ్ఞానిక ప్రదర్శనకు సర్వం సిద్ధం

## జిల్లా విద్యాశాఖాధికారి ఎ. సిద్ధార్థ రెడ్డి

ములుగు జిల్లా, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలోని టీజీఎంఎస్ బండారుపల్లి ఆదర్శ పాఠశాల ప్రాంగణంలో 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన (డిలీబీవీపీ) మరియు ఇన్స్పైర్-మానక్ (ఇన్స్పైర్ మనక్) కార్యక్రమాలు సంయుక్తంగా డిసెంబర్ 18, 19, 20 - 2025 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎ. సిద్ధార్థ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 18న నమోదు ప్రక్రియ, డిసెంబర్ 19న ప్రారంభోత్సవం, డిసెంబర్ 20న ముగింపు కార్యక్రమం నిర్వహించబడతాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్య పాఠశాలల నుంచి విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొననున్నారని పేర్కొన్నారు. వికసిత్ మరియు ఆత్మనిర్భర్ భారత్ కొరకు స్టెమ్ అనే ప్రధాన అంశాన్ని ఆధారంగా చేసుకొని విద్యార్థులు క్రింది ఉప అంశాలపై తమ సృజనాత్మక ప్రాజెక్టులు, నమూనాలను ప్రదర్శించనున్నారు. సుస్థిరమైన వ్యవసాయం, వ్యర్థాల నిర్వహణ మరియు ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు, హరిత శక్తి (గ్రీన్ ఎనర్జీ), అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతికతలు, వినోదకరమైన గణిత నమూనాలు, ఆరోగ్యం మరియు పరిశుభ్రత, జల సంరక్షణ మరియు నిర్వహణ, ఉపాధ్యాయ ప్రదర్శనలు. ఈ ప్రదర్శనలో 2024-25 విద్యా సంవత్సరానికి ఇన్స్పైర్ పథకం కింద ఎంపికైన 20 ప్రాజెక్టులతో పాటు, బాల వైజ్ఞానిక ప్రదర్శన కోసం సుమారు 500 ఎగ్జిబిట్లు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులచే నమోదు చేయబడినట్లు తెలిపారు. శుక్రవారం ప్రారంభ సమావేశంతో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం, శనివారం సాయంత్రం ముగింపు సమావేశంతో ముగుస్తుందని, వివిధ కమిటీల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా విద్యాశాఖాధికారి ఏ. సిద్ధార్థ రెడ్డి వెల్లడించారు. ఈ జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు మరింతగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. జిల్లా ప్రజలు, విద్యావేత్తలు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని సందర్శించి బాల శాస్త్రవేత్తలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ తో పాటుగా డీసీఈబి కార్యదర్శి సూర్యనారాయణ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, శ్యాంసుందర్ రెడ్డి, రజిత, శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు తిరుపతి, సోమారెడ్డి, లక్ష్మారెడ్డి, విద్యాసాగర్, శ్రీనివాస్ మరియు స్థానిక మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దేవకి దేవి, ఉపాధ్యాయులు కందాల రామయ్య, శ్రీనివాసచారి, స్వరూప్ సింగ్, రవీందర్, యాకూబ్ రెడ్డి, సతీష్, శ్రీరంగం, రవీందర్, ముకుంద రెడ్డి, భాను ప్రకాష్, కిషోర్, జీవనప్రియ, లక్ష్మి, జమున, విక్రమ్, రవి, రాజేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 20న మీ డబ్బు హక్కుపై ప్రత్యేక శిబిరం

## క్లెయిమ్ చేసుకోని ఆస్తుల కోసం ఈనెల 31 వరకు స్పెషల్ డ్రైవ్

మహబూబాబాద్, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా మీ డబ్బు, మీ హక్కు అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు చేపట్టిన కార్యక్రమం 31 వరకు కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. క్లెయిమ్ చేసుకోని బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, భీమా, తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో ఎంసీఏ, ఆర్బీఐ, సెబీ, ఐఆర్డీఏఐ, పీఎస్ఆర్డీఏ, బ్యాంకులు ఉమ్మడి శిబిరాలను నిర్వహిస్తాయని, ఇందులో భాగంగా ఈ నెల 20 న (శనివారం) జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉమ్మడి శిబిరం నిర్వహిం చనున్నట్లు కలెక్టర్ తెలిపారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్బీఐ ఉద్గమ్ వెబ్సైట్ ద్వారా పొందవచ్చని, క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు ఉమ్మడి శిబిరంలో బ్యాంకు శాఖ, భీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ సంస్థ, శిబిరంలోని స్టాక్ బ్రోకరేజీ సంస్థ, ఆన్లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్లలో దేనినైనా సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అధికారులు, సిబ్బందికి అభినందనలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): మూడు దశల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, విజయవంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎంపీడీఓలు, డీపీఓతో పాటు ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని అభినందించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లనే ఎన్నికలు సజావుగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ రోజు భద్రతా ఏర్పాట్లు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, ఎన్నికల నిబంధనల కచ్చితమైన అమలు ఎన్నికల విజయానికి దోహదపడ్డాయని ఆయన పేర్కొన్నారు. గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన సందర్భంగా డీపీఓ, ఎంపీడీఓలు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను శాలువతో సన్మానించి, విజయవంతమైన ఎన్నికల నిర్వహణకు అందించిన మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రజలు చూపిన సహకారం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీలత, అన్ని మండలాల ఎంపిడిఓలు భాస్కర్, వెంకటేశ్వర్లు, అనిత, జయశ్రీ, రాం ప్రసాద్, తరుణి ప్రసాద్, వెంకటేశ్వర్లు, పవన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రైతులకు ఎరువులు

## ఎరువుల బుకింగ్ యాప్ సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): రైతులకు సకాలంలో ఎరువులు అందుటకు ఎరువుల బుకింగ్ మొబైల్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల బుకింగ్ యాప్ రైతులకు అందుబాటులోకి రావడం జరిగిందని ఈ యాప్ ద్వారా పట్టా, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా ఉన్న రైతులు, కౌలు రైతులు, పట్టా లేని రైతులు కూడా ఈ అప్లికేషన్ ద్వారా ఎరువులను బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. బుకింగ్ చేసుకునే సమయంలో రైతులు తమ పట్టా పాస్ బుక్ నెంబర్, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా నెంబర్, పట్టా లేని రైతులు సాగు చేస్తున్న భూమి వివరాలు వారి ఆధార్ కార్డు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అన్నారు.

యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్న రైతులు ఆర్డర్ కన్ఫర్మేషన్ అవ్వగానే సమీప ఫెర్టిలైజర్ దుకాణం అలోకేషన్ అవుతుందని రైతులు వెంటనే మరుసటి రోజు సంబంధిత ఫర్టిలైజర్ దుకాణంలో యూరియా ఎరువులు తీసుకోవచ్చని తెలిపారు. సాగు చేసే ఎకరాల ఆధారంగా పలు విడుదలలో యూరియా బస్తాలను రైతులు తీసుకోవాలని, ఎకరం విస్తీర్ణం సాగు చేసే రైతు ఒకే వాయిదాలో, ఒక ఎకరం నుంచి ఐదు ఎకరాల విస్తీర్ణం సాగు చేసే రైతులు రెండు వాయిదాలలో, ఐదు నుంచి 20 ఎకరాల విస్తీర్ణం సాగు చేసే రైతులు నాలుగు వాయిదాలలో ఎరువు బస్తాలను తీసుకోవచ్చని, ఒక విడత ఎరువులు తీసుకున్న తర్వాత, తదుపరి స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఖచ్చితంగా 15 రోజుల వ్యవధి ఉండాలన్నారు. ఈ మొబైల్ అప్లికేషన్ పై స్థానికంగా ఉండే మండల అగ్రికల్చర్ ఆఫీసర్స్ ఏఈఓలకు అందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిందని సహకార సంఘాలకు, డీఎస్డిఎస్ సభ్యులు అండ్ ఆల్ ఫెర్టిలైజర్ షాప్ కీపర్స్ కి కూడా అవగాహన కల్పించడం జరిగింది ఆయన పేర్కొన్నారు. ఇతర సమాచారం కోసం రైతులు సమీప మండల అగ్రికల్చర్ ఆఫీసర్స్ కార్యాలయాల్లో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

# ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లులతో వీడియో కాన్ఫరెన్స్

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): ధాన్యం కొనుగోళ్లు, వసతి గృహాలు నిర్వహణపై ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఏపీఎంలతో కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేసిన ధాన్యంను వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, రవాణా చేయు సందర్భంలో వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని, మారుతున్న వాతావరణ మార్పుల సమాచారం రైతులకు తెలియపర్చలని, సిబ్బంది ప్రతీ ఒక్కరూ ఫీల్డ్ లో ఉండాలని సూచించారు. ప్రస్తుత శీతాకాల నేపథ్యంలో జిల్లాలోనీ అన్ని వసతి గృహాలను ప్రత్యేక అధికారులు, అందరూ హాస్టల్ అధికారులు తహసీల్దార్లు, ఎంపీడీలు, నిత్యం తనిఖీ చెయ్యాలని, హెల్త్,ఎడ్యుకేషన్, న్యూట్రిషన్,సానిటేషన్, లపై అవగాహన కల్పించి పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల మానసిక ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని పిల్లలకు సరిపడ దుప్పట్లు, అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు, పదవ తరగతి పరీక్షలు వస్తున్నదున్న ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, డిజిటల్ తరగతులు నిర్వహించాలని, వసతి గృహాలలో డైట్ మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన వేడి,వేడి ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె.అనిల్ కుమార్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహ మూర్తి, డిఏఓ విజయనిర్మల, డి ఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డీఎస్ఓ రమేష్, మండల ప్రత్యేక అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండల కేంద్రాల నుండి ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఏపీఎంలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చట్టంపై జిల్లా స్థాయి సమావేశం



మహబూబాబాద్, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): గర్భస్థ పూర్వ మరియు పిండ లింగ నిర్ధారణ చట్టం 1994 పై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో డాక్టర్ రవి రాథోడ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, కమిటీ ఛైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ లింగ నిర్ధారణ, బాలికల పట్ల వివక్షత, ఎంటీపి చట్టం గురించి ఇతర ప్రభుత్వ విభాగాలు మరియు స్వచ్ఛంధ సంస్థలతో కలసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. గర్భిణీ స్త్రీలు పరీక్షల నిమిత్తం, లింగ నిర్ధారణ కోసం, అబార్షన్ కోసం అర్హత లేని వైద్యుల వద్దకు వెళ్లి తమ ప్రాణాలకు ప్రమాదం కొని తెచ్చుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఎం టీ పి చట్టం ప్రకారం ప్రత్యేక పరిస్థితులలో అర్హులైన వారికి అబార్షన్ కి గుర్తింపు పొందిన ఆసుపత్రులలో అవకాశం కల్పించిందన్నారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ శశి జ్యోత్స్న మాట్లాడుతూ జిల్లాలో గుర్తింపు లేని, అర్హత లేని వ్యక్తులు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, ఎం టీ పి కిట్స్ ద్వారా అబార్షన్ కు ప్రయత్నించడం వంటి విషయాలపైన ఆవేదన వ్యక్తం చేస్తూ అటువంటి వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు చట్టం నియమాలకు లోబడి పరీక్షలు నిర్వహించాలని ఎవరైనా అప్పటికే అమ్మాయిలను కలిగి ఉండి తిరిగి పుట్టబోయే బిడ్డ ఆడ, మగ తెలుసుకోవడానికి వస్తే వారి వివరాలను తెలియజేయాలని పిహెచ్‌సి సిబ్బంది తమ పరిధిలోని గర్భిణీ స్త్రీలను ఫాలోఅప్ చేయాలన్నారు. అడ్వైసరీ కమిటీ సభ్యులు డాక్టర్ జగదీశ్వర్, రాజేంద్ర ప్రసాద్ లు మాట్లాడుతూ జిల్లాలో బాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాల లో ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్ర స్థాయి సిబ్బందితో తరుచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. చట్టం ఉల్లంఘిస్తున్న వారి వివరాలు 104,1098 లేదా డయల్ 100 కి తెలియచేయాలన్నారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం మాట్లాడుతూ ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు ప్రతి నెల 5 తేదీ లోపల ఫామ్ ఎఫ్ ప్రతులను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యలయంలో సమర్పించాలని తెలిపారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి మాట్లాడుతూ జిల్లాలో రిజిస్టర్ కానీ సెంటర్లను గుర్తించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ శశి జ్యోత్స్న, డాక్టర్ సారంగం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్. సుధీర్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వరరావు, సి డబల్యూ సి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి, డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్లు శ్రవణ్, ప్రత్యూష జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె. ప్రసాద్, సి డి పి ఓ శిరీష యన్ జి ఓ వసుంధర, రాజు, లోక్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

గోవిందరావుపేట, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన నెల్లుట్ల నాగమణికి సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి, ఈ కార్యక్రమంలో మేకల రాధ-సుదర్శన్, గ్రామ కమిటీ అధ్యక్షులు వేల్పుగొండ ప్రకాష్,జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గనపాక సుధాకర్,మాజీ ఎంపీటీసీ చాపల ఉమాదేవి - నరేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరపల్లి మల్లారెడ్డి, బోనగాని సారయ్య గౌడ్,వెంకటయ్య,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి తేజ మరియు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# నియోజక వర్గ అభివృద్ధి ప్రధాన లక్ష్యం

## రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

## 38,39 డివిజన్ లలో రూ.2 కోట్ల 68 లక్షల పనులకు శంకుస్థాపనలు



వరంగల్ జిల్లా, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): నియోజక వర్గ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. గురువారం వరంగల్ (తూర్పు) నియోజక వర్గ పరిధిలో గల 38, 39 డివిజన్ లలో రూ.2 కోట్ల 68 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

38వ డివిజన్ లో సిసి రోడ్లు డ్రైన్లు లకు శంకుస్థాపన తో పాటు కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించుకోవడం నిర్వహించుకోవడంతో పాటు ఖిలా వరంగల్ ఈద్గా కు కోటి రూపాయలు మంజూరు చేసి మరమత్తులు చేపట్టి ఒక ఆకారానికి (రూపానికి) తీసుకురావడానికి తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే కోరడం జరిగిందని ఈ ప్రాంతంలో నీరు శాశ్వతంగా నిలిచి ఉండడం వల్ల మొత్తం ఫ్లోరింగ్ చేపట్టి సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు చేపడతామని 37 వ డివిజన్ ఎం ఎం నగర్ లో లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన నేపథ్యం లో నిర్మించుకున్న ఇల్లు ప్రారంభోత్సవానికి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ఆ ఇంటిని ప్రారంభించడం జరిగిందని, ఇందిరమ్మ ఇల్లు సాధారణ గృహాల మాదిరిగా చాలా చక్కగా నిర్మించారని ఇల్లు కాస్త విశాలం గా ఉండాలని భావించి ఇంటి యజమానులు కొన్ని డబ్బులు వెచ్చించి నిర్మించుకున్నారని ఇళ్లు చక్కగా నిర్మించారని,నిర్మాణం కొనసాగుతున్న ఇళ్లను కూడా సందర్శించడం జరిగిందని ఇళ్లు నిర్మాణం చేసేది ఒక్కసారే నని అట్టి ఇల్లు సౌకర్యవంతంగా ఉండేలా కట్టుకోవడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన పేరిట దరఖాస్తులు స్వీకరించి అర్హులైన వారికి ఇల్లు మంజూరు చేస్తామని తెలియజేయడం జరిగిందని అదే క్రమంలో వరంగల్ (తూర్పు) నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇళ్ళలో అర్హులైన చాలామంది లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందని ఇందిరమ్మ ఇళ్ల కోసం చాలా దరఖాస్తులు వస్తున్నాయని ఎల్ 1 లో ఉన్న వారికి మంజూరు ఇస్తామని ఎల్ 2 లో ఉన్నవాళ్ళు స్థలం లేని వాళ్ళు నిరుపేదలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పటికే నిర్మించబడి ఉన్నాయని ఇళ్లను కేటాయించిన తర్వాత వాటికి మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని ప్రజలు తమకు అందజేసే ప్రతి ఫిర్యాదును మేయర్ కలెక్టర్ కమిషనర్ లతో మాట్లాడి వారికి కావలసిన అవసరాలు కార్పొరేటర్ లతో చర్చించి వారి అవసరాలను గుర్తించి ప్రస్తుతం కోట్లాది రూపాయల నిధులను వివిధ అభివృద్ధి పనులకు మంజూరు చేయడం జరిగిందని ఇంకా అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను మంజూరు చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని త్వరలో మరిన్ని శంకుస్థాపనలు చేయడానికి వస్తామని ఈ నేపథ్యంలో కొత్త సమస్యలను కూడా స్థానికులు తమ దృష్టికి తీసుకురావడం జరుగుతుందని ఎయిర్ పోర్టు సమస్య దాదాపు పరిష్కారమైందని జనవరి మొదటి/ రెండో వారంలో ముఖ్యమంత్రి నగరానికి వివిధ ప్రారంభోత్సవాలకు వస్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేసి మాట్లాడుతూ వరంగల్ సమీకృత కలెక్టర్ కార్యాలయం నిర్మాణం పూర్తయిందని వీటితో పాటు నగరంలో పెండింగ్ లో ఉన్న సమస్యలను గుర్తించి ముఖ్యమంత్రిని ఆహ్వానించి వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వారిచే అట్టి కార్యక్రమాలను ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అంతకు ముందు మధ్య కోట యాదవ వాడ ప్రాంతం లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయి నిర్మాణం కొనసాగుతున్న వాసరం హరిత ఆహ్వానం మేరకు ఆ ఇంటిని మంత్రి పరిశీలించి నిర్మాణ తీరును పరిశీలించి లబ్ధిదారు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డి ఆర్ ఓ విజయ లక్ష్మీ, కార్పొరేటర్ లు బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ సురేష్, బస్వరాజు కుమార స్వామి, కావేటి కవిత, ఎస్ ఈ సత్యనారాయణ, ఏ సి పి శుభమ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టమస్ శాంతి, ప్రేమ, కరుణకు ప్రతీక

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): క్రిస్టమస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం వంటి మానవీయ విలువలకు ప్రతీక అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్టమస్ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి ఉద్యోగులు, సిబ్బందికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు శాంతాక్లాజ్, వేషధారణలతో పాటు నృత్యాలు, పాటలు, సందేశాత్మక ప్రదర్శనలు చేసి అందరినీ అలరించారు. క్రిస్టమస్ పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చాయి. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, క్రిస్టమస్ పండుగ శాంతి, సంతోషం, ప్రేమ, కరుణ, త్యాగం వంటి విలువలను సమాజానికి గుర్తు చేసే గొప్ప పండుగ అని అన్నారు. యేసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శప్రాయమని, వాటిని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. పరస్పర సహకారం, సహనం, సోదరభావంతో జీవించడమే క్రిస్టమస్ పండుగ యొక్క అసలైన సందేశమని తెలిపారు. క్రిస్టమస్ పండుగను క్రైస్తవ సోదరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ క్రిస్మస్ ప్రతి ఇంట్లో ప్రేమ, సంతోషం, శాంతి, సిరిసంపదలు వెల్లివిరియాలని కోరారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణ లత లెనీనా, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు అమరనేని రామారావు జిల్లా అధికారులు, పాస్టర్లు ప్రభుదాస్, తిమోతి,ఐడీఓసీ కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొని క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం పెంపు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగాం జిల్లా, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో గురువారం 11వ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, జెండా ఆవిష్కరణ చేసారు. అనంతరం టార్చ్ రిలేను వెలిగించి క్రీడా పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుండి కలెక్టర్ మార్చ్‌పాస్ట్ వందనం స్వీకరించిన అనంతరం..

రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మీట్స్‌కు వచ్చిన విద్యార్థులను అభినందించారు. జనగామ జిల్లాలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించుకోవడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాకుండా నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయని తెలిపారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, అందరూ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబర్చాలని సూచించారు. ప్రిన్సిపాళ్లు, సిబ్బంది విద్యార్థులను సమర్థంగా చూసుకోవాలని, పీడి లు నిష్పక్షపాతంగా పోటీలను నిర్వహించాలని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనే లక్ష్యంతో విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని పేర్కొన్నారు. గురుకులాల నుండి ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన పూర్ణ ఆనంద్ వంటి ఆదర్శ వ్యక్తులను మార్గదర్శకులుగా తీసుకొని క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ బి. సక్రు నాయక్, డాక్టర్ బి. విక్రమ్, కే. జితేందర్ రెడ్డి , జి. శంకర్ రెడ్డి, జనగామ, శ్రీమతి హెచ్. అరుణకుమారి (మల్టీజోన్-1 ఆఫీసర్, ఎస్. విద్యారాణి (జోనల్ ఆఫీసర్-5), పి. శ్రీనివాసరావు (ప్రిన్సిపల్), అలగోని నరసింహులు గౌడ్ (వైస్ ప్రిన్సిపల్), వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జి. శ్రీనివాస్ (PD), డి. కిషన్ (PD), అలాగే వివిధ కళాశాలల నుండి వచ్చిన పీడీలు, పీఈటిలు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ గురుకులాల నుండి వచ్చిన విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశాయి.

# ప్రశాంతంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు

### నిర్వహణలో భాగస్వామ్య అధికారులకు అభినందనలు

### సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగాం జిల్లా, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): మూడు దశల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లా లో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణ లో బాధ్యత యూతం గా పని చేసిన వివిధ శాఖల అధికారులను కలెక్టర్ అభినందించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు సహకరించిన పోలీస్, రెవిన్యూ, పంచాయతీ, విద్య శాఖ, మాస్టర్ ట్రైనర్ లకు, మైక్రో అబ్జర్వర్ లకు, జోనల్, రూట్ అధికారులకు, హెల్త్, అంగన్వాడీ టీచర్లకు, విద్యుత్, జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ.. ఇలా ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం అయిన అన్ని శాఖల అధికారులకు అలాగే ఎన్నికలకు సంబందించిన వివిధ అంశాల పైన విస్తృత కవరేజ్ ఇచ్చిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కృతజ్ఞతలు తెలిపారు

# పీడీఎస్యూ 23వ మహాసభల గోడపత్రికలను ఆవిష్కరన

### తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు



హనుమకొండ, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): జనవరి 05,06,07 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర 23వ మహాసభల గోడ పత్రికలను ఈరోజు కాకతీయ విశ్వవిద్యాలయం గేట్ నెంబర్ 1 ముందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు లు మాట్లాడుతూ 1970వ దశకంలో జార్జిరెడ్డి ప్రేరణతో ఆవిర్భవించిన పీ.డీ.ఎస్.యు 50 సంవత్సరాలుగా దేశంలో శాస్త్రీయమైన, సమానమైన విద్య విధానం కోసం నిరంతరం అలుపెరగని పోరాటాలు నిర్వహించిన చరిత్ర పి.డి.ఎస్.యూ కు ఉంది అన్నారు. నేడు దేశంలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం రోజురోజుకు పేచరిల్లిపోతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో తమకు అనుకూలమైనటువంటి పాఠ్యాంశాలను చేర్చి సైన్స్ ను తొలగిస్తున్నారు. సమానమైన, నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందుతున్నాయని ఆరోపించారు. విద్యను వ్యాపార సరుకుగా మారుస్తూ విదేశీ, ప్రైవేటు యూనివర్సిటీలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేస్తున్నారు. దీనివలన పేద,బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు నేడు ఉన్నత విద్యకు దూరమవుతునారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో ప్రగతిశీల ఉద్యమంలో భాగస్వాములై విద్య పరిరక్షణ కోసం పీ.డీ.ఎస్.యు రాష్ట్ర వ్యాప్తంగా బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించవలసిన తెలిపారు. జనవరి 05,06,07 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయవలసిందిగా విద్యార్థులకు, మేధావులకు,ప్రజాస్వామికవాదుల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ రాష్ట్ర నాయకులు ఎం.గణేష్, పీ.డీ.ఎస్.యు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి గుర్రం అజయ్,మర్రి మహేష్,నాయకులు దత్తాత్రి,నితేష్, శ్వేత, శోభిత, పవన్, రమణ, సన్నీ.లు పాల్గొన్నారు.

# కాకతీయ ప్రభుత్వ కళాశాలలో రోడ్డు భద్రతా చర్యలపై పోస్టర్ ప్రదర్శన





హనుమకొండ, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతా చర్యలపై పోస్టర్ ప్రదర్శనతో పాటు రోడ్డు భద్రతా ఎక్స్‌పోను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రదర్శనలను వివరిస్తూ, రోడ్డు భద్రతపై అవగాహనతో పాటు బాధ్యతాయుతమైన దృక్పథాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఆంగ్ల విభాగం, NSS యూనిట్లు, NCC మరియు లిటరరీ క్లబ్ల సహకారంతో నిర్వహించడం జరిగింది. ఇది సమన్వయం, సామాజిక బాధ్యత పట్ల కళాశాల నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి మా కళాశాల ప్రిన్సిపాల్, గౌరవనీయులైన ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థుల సృజనాత్మకతను, నిబద్ధతను, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు చేసిన ప్రయత్నాలను హృదయపూ ర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమం ఘన విజయం సాధించడానికి సహకరించిన అన్ని అధ్యాపకులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రత్యేకంగా విద్యార్థులకు ప్రోత్సాహం, ఆశీర్వాదాలు అందించిన ప్రిన్సిపాల్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సొంత ఇంటి కల నిజం చేసుకోండి

**అల్పాదాయ వర్గాల కోసం 339 ఫ్లాట్లు నోటిఫికేషన్ విడుదల చేసిన హౌసింగ్ బోర్డు**

**మూడు ప్రధాన నగరాల్లో అవకాశం**

**రూ. 6 లక్షల లోపు ఆదాయం ఉన్న వారికే ప్రాధాన్యత**




తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని ప్రజల సొంత ఇంటి కలను నెరవేర్చడంలో తనదైన ముద్ర వేసుకున్న హౌసింగ్ బోర్డు ప్రత్యేకంగా ఎల్ఐజీ వర్గాల (లోయర్ ఇన్ కం గ్రూప్) కోసం ఫ్లాట్లను (%ఖీశ్రీఫ్ం%) అందుబాటులోకి తెచ్చింది. హైదరాబాద్, ఖమ్మం, వరంగల్ ప్రాంతాల్లోని మొత్తం 339 ఫ్లాట్లను అందుబాటులోని ధరలతో ఎక్కడ ఉన్నవి అలానే అన్న ప్రాతిపదికన విక్రయిస్తున్నది. అల్పాదాయ వర్గాల ప్రజలకు మంచి వసతులతో కూడిన సొంత ఇంటి వసతిని కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఇప్పటికే అనేక కుటుంబాలు నివసిస్తున్న గేటెడ్ కమ్యూనిటీ - అపార్ట్ మెంట్‌లలోని ఫ్లాట్లను ఆ వర్గాలకు చెందిన వారికే కేటాయించాలనే నిర్ణయం తీసుకున్నామని హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వీపీ గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. ఇవన్నీ కూడా అబివృద్ధి చెందిన, అత్యధిక డిమాండ్ ఉన్న ప్రాంతాల్లోని ఫ్లాట్లే అని బహిరంగ మార్కెట్ కంటే చాలా తక్కువ ధరలతో విక్రయిస్తున్నట్లు ఆయన వివరించారు. వివిధ ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో హౌసింగ్ బోర్డు నిర్మించిన అపార్ట్ మెంట్ లలోని ఈ ఫ్లాట్లను ప్రత్యేకించి అఫర్డబుల్ హౌసింగ్ కింద అల్పాదాయ వర్గాల ప్రజల సొంత ఇంటి కలను నెరవేర్చాలన్న లక్ష్యంతో ఏడాదికి ఆరు లక్షల రూపాయల (నెలకు రూ.50 వేలు ) ఆదాయం ఉన్న వారికే వీటిని కేటాయించాలనే నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి లోని 111 ఫ్లాట్లు, వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలోని అపార్ట్ మెంట్ లో 102 నూ, ఖమ్మంలో శ్రీరామ్ హిల్స్ వద్ద 126 ఫ్లాట్లు అందుబాటులో ఉన్నాయని వైస్ ఛైర్మన్ శ్రీ విపి గౌతం తెలిపారు. వీటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతూ దరఖాస్తు చేసుకున్న వారికి పూర్తి పారదర్శకమైన విధానంలో లాటరీ పద్ధతిలో కేటాయిస్తామన్నారు.

ఫ్లాట్ల విస్తీర్ణం 450 చదరపు అడుగుల నుంచి 650 చదరపు అడుగుల వరకు ఉన్నదనీ, గచ్చి బౌలి ప్రాంతంలోని ఫ్లాట్ల ధర రూ.26 లక్షల నుంచి గరిష్టంగా 36.20 లక్షల వరకు మాత్రమే ఉన్నదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ఖమ్మం, వరంగల్ లో రూ.19 - 21.50 లక్షలకు, ఖమ్మంలో రూ.11.25 లక్షలకే అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ ప్రాంతాల్లోని ఫ్లాట్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వారు ఆన్ లైన్ లోనూ, మీ సేవా కేంద్రాల్లోనూ దరఖాస్తు చేసుకోవచ్చును. గచ్చిబౌలి ప్రాంతం ఫ్లాట్ల కేటాయింపు లాటరీ ప్రక్రియ జనవరి 6 వ తేదీన, వరంగల్ లోని ఫ్లాట్ల కేటాయింపు జనవరి 8న, ఖమ్మం ఫ్లాట్ల లాటరీ జనవరి 10 వ తేదీన నిర్వహిస్తారు. ఈ విక్రయాలకు సంబధించిన వివరాలన్నీ కూడా హౌసింగ్ బోర్డు వెబ్ సైట్ https://tghb.cgg.gov.inలో అందుబాటులో ఉన్నాయి.

# బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మహిళలకు 30% రిజర్వేషన్లు

**తెలుగు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశం**

**ఈనెల 20న నోటిఫికేషన్.. జనవరి 30న పోలింగ్**

**రాబోయే ఎన్నికల నుంచే కోటా పాటించాలని స్పష్టీకరణ**

**మహిళా న్యాయవాదుల హర్షం**



న్యూ ఢిల్లీ, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): సుప్రీంకోర్ట్ మరో కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై తెలంగాణ, ఏపీ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మహిళలకు ఖచ్చితంగా 30% రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు రాష్ట్రాల బార్ కౌన్సిళ్లను ఆదేశించింది. అయితే త్వరలో జరగబోయే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేలా ఆదేశాలు ఇవ్వాలంటూ న్యాయవాది సుభాషిణి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన ధర్మాసనం మహిళలకు 30% రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలకు ఈనెల 20న నోటిఫికేషన్ రానుంది. జనవరి 30న ఎన్నికలు జరగనుండగా ఫిబ్రవరి 10న కౌంటింగ్, ఫలితాల వెల్లడి కానుంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మహిళా న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామీణ బ్యాంకుల కోసం కొత్త లోగో

**ప్రగతికి ప్రతిరూపంగా నూతన చిహ్నం**

**ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్ణయం**

**ప్రజలకు మరింత చేరువయ్యేలా ఆర్ఆర్బీల ఇమేజ్ మార్పు**




న్యూ ఢిల్లీ, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల కోసం ప్రభుత్వం గురువారం కొత్త లోగోను ఆవిష్కరించింది. గ్రామీణ భారతదేశానికి సేవ చేయడంలో ఆర్ఆర్బీ ల ప్రధాన విలువలను ప్రతిబింబిస్తూ, ఈ లోగో పురోగతి, పెంపకం మరియు జ్ఞానోదయాన్ని సూచిస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్రస్తుతం, దేశవ్యాప్తంగా 28 ఆర్ఆర్బీ లు 700 కంటే ఎక్కువ జిల్లాల్లో 22 వేలకు పైగా శాఖల విస్తారమైన నెట్‌వర్క్‌తో పనిచేస్తున్నాయి, ఆర్థిక చేరికను ప్రోత్సహించడంలో మరియు గ్రామీణాభివృద్ధికి మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

# గ్రూప్-3 ఫలితాలు విడుదల

హైదరాబాద్, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): అభ్యర్థులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న గ్రూపు-3 ఫలితాలు విడుదల అయ్యాయి. మొత్తం 1370 మంది ఎంపికైనట్లు టీజీపీఎస్సీ వెల్లడించింది. టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో ఎంపికైన అభ్యర్థుల వివరాలు పేర్కొన్నారు. కాగా, ఇటీవలే ఫలితాలు విడుదల చేసింది. జనరల్ ర్యాంకుల జాబితాను కమిషన్ ప్రకటించింది. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించిన గ్రూప్-3 పోస్టులకు 5.36 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 50.24 శాతం మంది మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు. పురుషుల్లో టాప్ ర్యాంకర్‌కు 339.24 మార్కులు, మహిళా టాప్ ర్యాంకర్‌కు 325.15 మార్కులొచ్చాయి.

# రేషన్ ఈ-కేవైసీపై ఆందోళన





హైదరాబాద్, డిసెంబర్ 18(తీన్మార్ న్యూస్): ఈకేవైసీ గురించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని, ఈకేవైసీ చేసుకుంటే రేషన్ ఆపేస్తారన్నది దుష్ప్రచారం అని సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. ఈకేవైసీ ఎప్పుడైనా చేసుకోవచ్చని కానీ చేసుకోవడం మాత్రం తప్పనిసరి అని గుర్తు చేశారు. రేషన్ బియ్యం ఆపడం వంటిది ఏమీ ఉండదని, క్షేత్ర స్థాయిలో అందరికీ సమాచారం ఇచ్చామని, తుది గడువు అంటూ ఏమీ లేదని ఆయన తెలిపారు. రేషన్ కార్డులో ఎంత మంది పేర్లు ఉంటే అంత మంది కచ్చితంగా రేషన్ షాపుకు వెళ్లి వేలిముద్ర లేదా ఐరిష్ నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. వృత్తి, ఉద్యోగాలు, బతుకు దెరువు, చదువుల కోసం ఇతర ప్రాంతాల్లో ఉంటున్నవారు ఈ-కేవైసీ చేసుకోవడం ఇబ్బందికరంగా మారింది. ఏ రేషన్ షాపుకైనా వెళ్లి ఫుడ్ సెక్యూరిటీ కార్డు నంబర్ చూపించి ఈ-కేవైసీ చేసుకునే అవకాశం ఉంది. కానీ చదువుల కోసం అనేక మంది స్టూడెంట్లు ఇతర ప్రాంతాల్లోని హాస్టళ్లలో ఉంటున్నారు. అలాంటి వారు గ్రామాలకు వచ్చి ప్రాసెస్ చేయించుకుంటున్నారు. అలాగే గ్రామాల్లోని ప్రజలు పనులన్నీ మానుకొని రేషన్‌షాపులు, ఆధార్ నమోదు కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. ఈ-కేవైసీ చేయించుకునేందుకు రేషన్‌షాపునకు వెళితే ఆధార్, ఫోన్ నంబర్‌లింక్‌అయి ఉండాలంటున్నారు. ఈ- కేవైసీ ప్రాసెస్ చేసేందుకు టైమ్‌పడుతోంది. పలు రేషన్ షాపుల్లోని బయో మెట్రిక్ మిషన్లలో వృద్ధులు, చిన్న పిల్లల వేలి ముద్రలు నమోదు కావడం లేదు. అలాంటి వారు ఆధార్‌సెంటర్‌కు వెళ్లి ఫోన్‌నంబర్‌తో సహా ఆధార్‌అప్‌డేట్‌చేసుకోవాలని, తర్వాత రేషన్ షాపుకు వస్తే ఈ-కేవైసీ ప్రాసెస్ అవుతుందని డీలర్లు చెబుతున్నారు.

# శాటిలైట్ లింక్స్ హ్యాక్ చేసి సినిమా పైరసీ


**ఐబొమ్మ రవి కేసులో సంచలనాలు**

**పోలీసుల విచారణలో కీలక నిజాలు వెల్లడి**




హైదరాబాద్, డిసెంబర్ 18 (తీన్మార్ న్యూస్): ఐబొమ్మ నిర్వహకుడు ఇమ్మడి రవి కేసులో సంచలనాలు వెలుగులోకి వస్తున్నాయి. గురువారం నాటి విచారణలో కీలక విషయాలు వెల్లడించాడు. హెచ్‌డీ సినిమాల పైరసీపై నోరువిప్పాడు. టెలిగ్రామ్ ఛానల్ ద్వారా సినిమాలను పైరసీ చేసినట్లు ఒప్పుకున్నాడు. క్యూబ్ నెట్‌వర్క్‌ను సైతం హ్యాక్ చేసినట్లు చెప్పాడు. శాటిలైట్ లింక్ హ్యాక్ చేసి హెచ్‌డీ ఫార్మాట్‌లో రికార్డు చేసినట్లు తెలిపాడు. పైరసీకి హెచ్‌డీ హబ్ పేరిట టెలిగ్రామ్ ఛానల్ ఏర్పాటు చేసి అందులో పైరసీ లింక్ అప్‌లోడ్ చేసి 100 నుంచి 300 డాలర్ల వరకు వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో స్పష్టమైంది. హిట్-3, కిష్కింధపురి సినిమాలను శాటిలైట్ లింక్ ద్వారా పైరసీ చేసినట్లు ఐబొమ్మ రవి ఒప్పుకున్నాడు. కాగా, ఐబొమ్మ రవిని పోలీసులు మరోసారి కస్టడీలోకి తీసుకున్నారు. మూడు కేసుల్లో 12 రోజుల పాటు కస్టడీకి నాంపల్లి కోర్టు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఒక్కో కేసులో నాలుగు రోజుల పాటు కస్టడీకి అనుమతించింది న్యాయస్థానం. కోర్టు అనుమతి మేరకు గురువారం చంచల్‌గూడా జైలు నుంచి రవిని సైబర్ క్రైమ్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

# ప్రజలను ఎక్కువగా భయపెడుతోన్న వ్యాధులు ఇవే..





2025 సంవత్సరం మరికొన్ని రోజుల్లో మనకు వీడ్కోలు చెప్పబోతోంది. కానీ ఆరోగ్య విషయానికి వస్తే, ఈ సంవత్సరం మనందరికీ ఎన్నో భయానక అనుభవాలను మిగిల్చింది. టెక్నాలజీ, ఏఐ వంటి అభివృద్ధులు మన జీవితాలను సులభం చేసినప్పటికీ, మన ఆరోగ్యం మాత్రం అనేక సమస్యలను ఎదుర్కొంది. పిల్లలు, యువకులు, వృద్ధులు అన్న తేడా లేకుండా చాలా మంది తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఎన్నో కుటుంబాలు తమ ప్రియమైన వారిని కోల్పోయి రోడ్డున పడ్డాయి.

భారతదేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా 2025లో అనేక వ్యాధులు తీవ్ర ప్రభావం చూపాయి. గుండె జబ్బులు, డయాబెటిస్, ఊబకాయం, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు కూడా పెద్ద సమస్యగా నిలిచాయి. అలాగే.. వైరల్ జ్వరాలు, శ్వాసకోశ సమస్యలు, వాతావరణ మార్పుల వల్ల వచ్చే అనారోగ్యాలు ఈ ఏడాది ఎక్కువగా కనిపించాయి.

## గుండె జబ్బులు

ఈ సంవత్సరం ఆరోగ్య పరంగా ఎక్కువగా భయపెట్టిన సమస్యలలో గుండె జబ్బులు మొదటి స్థానంలో ఉన్నాయి. ఒకప్పుడు 50 ఏళ్లు దాటిన వారికే వచ్చే వ్యాధిగా భావించిన గుండెపోటు, ఇప్పుడు చిన్న వయసు వారినీ కూడా ప్రభావితం చేస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా గుండెపోటుతో మరణాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇటీవల జిమ్‌లో వ్యాయామం చేస్తూ, ఆటలు ఆడుతూ లేదా సాధారణ పనులు చేస్తూ అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలిపోయిన వారి వీడియోలు సోషల్ మీడియాలో తరచుగా కనిపిస్తున్నాయి.

2025లో ముఖ్యంగా 25 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న ఆరోగ్యంగా కనిపించే యువకుల్లో గుండెపోటు కేసులు ఎక్కువగా నమోదయ్యాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (%చీజ=దీ%) నివేదిక ప్రకారం, భారతదేశంలో జరిగే మొత్తం మరణాలలో దాదాపు మూడో వంతు గుండెపోటుల వల్లనే జరుగుతున్నాయి. దీని వల్ల గుండె జబ్బులు దేశంలో మరణాలకు ప్రధాన కారణంగా మారాయని స్పష్టమవుతోంది.

## గుండె జబ్బులను ఎలా నివారించాలి?

గుండె ఆరోగ్యంగా ఉండాలంటే జీవనశైలి చాలా ముఖ్యమైనది.
ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి
రోజూ వ్యాయామం చేయాలి
బరువును నియంత్రణలో ఉంచాలి
పొగ తాగడం మానేయాలి
ఒత్తిడిని తగ్గించుకోవాలి
తగినంత నిద్రపోవాలి

## క్యాన్సర్

క్యాన్సర్ ప్రస్తుతం భారతదేశంలో ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్యగా మారింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO), భారతీయ వైద్య పరిశోధనా మండలి (ICMR) గణాంకాల ప్రకారం, ప్రతి సంవత్సరం దేశంలో లక్షల సంఖ్యలో కొత్త క్యాన్సర్ కేసులు గుర్తించబడు తున్నాయి. 2026 నాటికి ఈ సంఖ్య ఇంకా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. 2025 నాటికి భారతదేశంలో సుమారు 2.5 మిలియన్లకు పైగా ప్రజలు క్యాన్సర్‌తో బాధపడుతున్నారు.

ప్రతి సంవత్సరం 7 లక్షలకుపైగా కొత్త కేసులు నమోదు అవుతున్నాయి. పొగాకు వినియోగం, ధూమపానం, మద్యం సేవించడం, అనారోగ్యకరమైన జీవనశైలి ఇవన్నీ క్యాన్సర్‌కు ప్రధాన కారణాలు. మహిళల్లో ఎక్కువగా రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ కనిపిస్తాయి. పురుషుల్లో నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదం ఎక్కువ. రోజుకు సగటున సుమారు 2,500 మంది క్యాన్సర్ వల్ల మరణిస్తున్నారు. అందువల్ల క్యాన్సర్ భారతదేశంలో ఒక పెద్ద ప్రజారోగ్య సమస్యగా ఉంది.

## క్యాన్సర్ ఎలా నివారించాలి?

జీవనశైలి మార్పులు చాలా ముఖ్యమైనవి
పొగాకు, ధూమపానాన్ని పూర్తిగా మానేయండి.
మద్యపానాన్ని నియంత్రించండి
ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి
క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి.

## శ్వాసకోశ వ్యాధి

భారతదేశంలో COPD (Chronic Obstructive Pulmonary Disease) చాలా వేగంగా పెరుగుతోంది. ఇది ఆస్తమా, క్షయ, న్యుమోనియా వంటి ఇతర శ్వాసకోశ వ్యాధులకంటే పెద్ద ఆరోగ్య సమస్యగా మారింది. COPD తరచుగా అల్ప లక్షణాలతో ప్రారంభమవుతుంది. దీన్ని పూర్తిగా కోలుకోవడం సాధ్యం కాదు. కేవలం లక్షణాలను నియంత్రించవచ్చు.

ప్రస్తుతం భారతదేశంలో 50-55 మిలియన్ల మంది COPDతో బాధపడుతున్నారు. ప్రతి సంవత్సరం సుమారు 1.5 మిలియన్ల మంది దీని వల్ల మరణిస్తున్నారు. ఇది కేవలం గణాంకాలు మాత్రమే కాదు, నెమ్మదిగా పెరుగుతున్న జాతీయ ఆరోగ్య సమస్య. COPD% మరణాల రేటు ఉబ్బసం, క్షయ, న్యుమోనియాకు కంటే వేగంగా పెరుగుతోంది.

## ఫ్యాటీ లివర్, డయాబెటిస్

భారతదేశంలో ఫ్యాటీ లివర్ వ్యాధి (Fatty Liver Disease), టైప్ 2 డయాబెటిస్ (Type 2 Diabetes)తో బాధపడే వ్యక్తుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఈ రెండు వ్యాధులు ఒకదానికి సంబంధించి ఉంటాయి అని నిపుణులు గుర్తించారు. డయాబెటిస్ ఉన్నప్పుడు ఫ్యాటీ లివర్ మరింత తీవ్రమవుతుంది. ఫ్యాటీ లివర్ ఉన్నప్పుడు డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువ. ఈ రెండు వ్యాధులు ఊబకాయం (Obesity), ఇన్సులిన్ నిరోధకత (Insulin Resistance) వల్ల ఏర్పడతాయి.

## నివారణ

ఫ్యాటీ లివర్, డయాబెటిస్‌ని నియంత్రించడానికి జీవనశైలి మార్పులు చాలా ముఖ్యం
ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం
వర్క్-అవుట్ / వ్యాయామం
బరువు సరిగా ఉంచుకోవడం
తగినంత నిద్ర
రెగ్యులర్‌గా రక్త చక్కెర, కాలేయ ఫంక్షన్ పరీక్షలు చేయించుకోవడం

ఈ వ్యాధులు పట్టించుకోకపోతే కాలేయ క్యాన్సర్, ఇతర తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. కాబట్టి ముందే జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరం.

## ఊబకాయం

భారతదేశంలో ఊబకాయం ఒక అంటువ్యాధిగా మారింది. శరీరంలో అధిక కొవ్వు పేరుకుపోవడం వల్ల ఇది సంభవిస్తుంది. నేడు చిన్నపిల్లలు, పెద్దలు ఇద్దరూ అధిక %దీవీ×%, అధిక శరీర కొవ్వు వంటి శారీరక సమస్యలతో పోరాడుతున్నారు. ఆరుబయట ఆడుకునే సమయం తక్కువగా ఉండటం, అధిక కొవ్వు ఉన్న జంక్ ఫుడ్ తినడం, రోజులో ఎక్కువ సమయం %ూజ% గదులలో సౌకర్యవంతంగా గడపడం వల్ల, 30 శాతం కంటే ఎక్కువ మంది భారతీయ పిల్లలు ఊబకాయంతో బాధపడుతున్నారు.

## మానసిక ఆరోగ్య సంక్షోభం

WHO ప్రకారం, మానసిక ఆరోగ్య సంక్షోభం అనేది ఒక తీవ్రమైన పరిస్థితి, దీనిలో ఒత్తిడి తట్టుకునే సామర్థ్యాలను అధిగమిస్తుంది. ఇది తీవ్రమైన భావోద్వేగాలు, గందరగోళం లేదా ఆత్మహత్య ఆలోచనలు, తీవ్రమైన ఆందోళన లేదా సైకోసిస్ వంటి తనకు లేదా ఇతరులకు హాని కలిగించే ప్రవర్తనలకు దారితీస్తుంది. 2025లో ముఖ్యంగా యువత నిరంతర ఒత్తిడి, డిజిటల్ అలసట, ఆర్థిక ఒత్తిడి, సామాజిక ఒంటరితనం వంటి సమస్యలతో పోరాడుతున్నారు. ఇది మానసిక, శారీరక ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. పెరుగుతున్న అంటు వ్యాధుల వ్యాప్తి కూడా ప్రజలను చాలా ఇబ్బంది పెట్టింది. పెరుగుతున్న అంటు వ్యాధుల వ్యాప్తి ప్రపంచ ఆరోగ్యానికి తీవ్రమైన సవాలుగా మిగిలిపోయింది.

# ఈ పండ్లను తింటే మీకు అసలు క్యాన్సర్ రాదు..



ప్రస్తుతం భారతీయులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సవాళ్లల్లో క్యాన్సర్ కూడా ఒకటి. రోజురోజుకీ ఈ వ్యాధి బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందనే చెప్పవచ్చు. జీవన విధానంలో మార్పులు, ధూమపానం, జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం, రేడియేషన్ కు ఎక్కువగా గురవ్వడం, రసాయనాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం, జన్యుపరమైన కారణాల వల్ల చాలా మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అలాగే ఈ వ్యాధికి సరైన మందు లేదనే విషయం మనందరికీ తెలిసిందే. కనుక వ్యాధి బారిన పడి బాధపడడానికి బదులుగా ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా మన ఆహారంలో మార్పులు చేసుకోవడం మరింత అవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు.

## మామిడి, నేరేడు..

క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కొన్ని రకాల పండ్లు మనకు ఎంతగానో దోహదపడతాయని వారు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ కణాల పెరుగుదల తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తక్కువగా ఉంటాయని వారు తెలియజేస్తున్నారు. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించే పండ్ల గురించి వివరాలను అందిస్తున్నారు. మామిడి పండ్లల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల అసాధారణ కణాల పెరుగుదల వేగం తగ్గుతుంది. అలాగే నేరేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో మనకు సహాయపడతాయి. వీటిలో యాంటీ ప్రొలిఫెరేటివ్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి హానికారక కణాల వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి.

## ఉసిరి, మారేడు..

ఉసిరికాయలను తీసుకోవడం వల్ల కూడా మనం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. ఉసిరిలో ప్రీక్లినికల్ నమూనాలు ఉంటాయని వీటి సారం క్యాన్సర్ పై ఆశాజనక ప్రభావాలను చూపించదని నిపుణులు చెబుతున్నారు. అలాగే కోకుమ్ అనే పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఈ పండ్లల్లో ఫైటోకెమికల్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అదేవిధంగా మారేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో ఎంతో దోహదపడతాయని చెబుతున్నారు. ఇవి క్యాన్సర్ నిరోధక సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని వీటిలో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు కణాలను రక్షించడంలో సహాయపడతాయని తెలియజేస్తున్నారు.

## పనస, వాక్కాయలు..

అలాగే ఆహారంలో భాగంగా పనస పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఇవి కణాల ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి క్యాన్సర్ ను నిరోధించడంలో ఎంతో దోహదపడతాయి. క్యాన్సర్ ను ఎదుర్కోవడంలో వాక్కాయ పండ్లు కూడా మనకు ఎంతో ఉపయోగపడతాయి. వీటిలో ఉండే రక్షణ సమ్మేళనాలు క్యాన్సర్ మార్పులను నివారించడంలో తోడ్పడతాయి. ఇక మంకీ జాక్ ఫ్రూట్ పండ్లు కూడా క్యాన్సర్ అభివృద్ధిని తగ్గిస్తాయి. ఈ పండ్లు మనలో చాలా మందికి తెలియవు. వీటిలో ఉండే ఫైటోకెమికల్స్ క్యాన్సర్ వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి. ఈ విధంగా ఈ పండ్లను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్ వ్యాప్తి తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తగ్గుతాయి.



# శీతాకాలంలో కీళ్ల నొప్పి.. ఎందుకు వస్తుందో తెలుసా?

శీతాకాలంలో కీళ్ల నొప్పులు, వాపు లేదా నడవడానికి ఇబ్బందిగా అనిపిస్తే జాగ్రత్త వహించడం చాలా ముఖ్యం. ఎందుకంటే, ఇది యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరిగే లక్షణం కావచ్చు. ఇప్పటికే ఈ పరిస్థితి ఉన్నవారు శీతాకాలంలో ఎక్కువ సమస్యలను ఎదుర్కొంటారు. వేసవిలో కంటే శీతాకాలంలో ప్రజలు తక్కువ నీరు తాగుతారు. ఈ సీజన్‌లో ఆహారపు విధానాలు కూడా మారుతాయి, ఇది యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడానికి ప్రధాన కారణంగా పరిగణిస్తారు.

శీతాకాలంలో ప్రజలు మాంసం, గుడ్లు ఎక్కువగా తింటారు. వీటిలో ప్యూరిన్లు ఉంటాయి. ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిలను పెంచుతాయి . ఈ సీజన్‌లో శారీరక శ్రమ వేసవిలో కంటే తక్కువగా ఉంటుంది. ఇది జీవక్రియను నెమ్మదిస్తుంది. యూరిక్ యాసిడ్ పేరుకుపోవడానికి కారణమవుతుంది. కొన్ని సందర్భాల్లో, కీళ్లలో యూరిక్ యాసిడ్ స్ఫటికాలు పేరుకుపోతాయి. దీనివల్ల కీళ్ల నొప్పులు, నడవడానికి ఇబ్బంది కలుగుతుంది. ఇప్పటికే ఈ పరిస్థితులు ఉన్నవారికి, సమస్య మరింత తీవ్రమవుతుంది.

## యూరిక్ యాసిడ్ పెరుగుదల లక్షణాలు ఏమిటి?

- కాలి బొటనవేలులో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి
- మోకాళ్లలో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి
- వాపు కీళ్ళు
- ఉదయం నిద్ర లేచినప్పుడు నడవడానికి ఇబ్బంది పడటం
- గౌట్ వచ్చే ప్రమాదం
- యూరిక్ యాసిడ్ స్థాయిలు ఎక్కువ కాలం పాటు ఉంటే, అది గౌట్‌కు దారితీస్తుందని నిపుణులు వివరిస్తున్నారు. ఈ పరిస్థితి తీవ్రమైన కీళ్ల నొప్పికి కారణమవుతుంది. చికిత్సకు సరైన ఆహారం, మందులు తీసుకోవడం అవసరం.

## యూరిక్ యాసిడ్‌ను ఎలా నియంత్రించాలి?

- శీతాకాలంలో కూడా శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోండి.
- ఎర్ర మాంసం, కిడ్నీ బీన్స్ కు దూరంగా ఉండండి
- అధిక ప్యూరిన్ ఆహారాలను పరిమితం చేయండి
- మద్యానికి దూరంగా ఉండండి



## తెల్లని దుస్తుల్లో మెరిసిపోతున్న స్మృతి మంధాన

భారత మహిళా స్టార్ క్రికెటర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన సోషల్ మీడియాలో తన తాజా ఫోటోలతో సందడి చేస్తోంది. ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న స్మృతి మంధాన.. తెల్లటి వన్-పీస్ డ్రెస్‌లో ఎంతో అందంగా కనిపించింది. బుగ్గపై డింపుల్, ముఖంలో చిరునవ్వుతో ఉన్న ఆమె ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.గత నెలలో స్మృతి మంధాన వ్యక్తిగత జీవితంలో కొన్ని ఒడిదుడుకలు ఎదురైన విషయం తెలిసిందే. పలాష్ ముచ్చల్‌తో వివాహం రద్దయిందని స్వయంగా స్మృతి మంధాన సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఈ వార్త అభిమానులను కొంత ఆందోళనకు గురిచేసింది. అయితే కష్టకాలం నుంచి ఆమె వేగంగా కోలుకుంటోంది. "క్రికెట్టే నా సర్వస్వం, నా మొదటి ప్రేమ" అని ఆమె ఇటీవల పేర్కొంది. తాజా ఫోటోల్లో ఆమె ఉత్సాహంగా ఉండటం చూసి అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.క్రికెట్ మైదానంలో స్మృతి మంధాన సందడి మళ్లీ మొదలుకానుంది. డిసెంబర్ 21 నుండి భారత్, శ్రీలంక జట్ల మధ్య 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో స్మృతి కీలక పాత్ర పోషించనుంది. జనవరి 9 నుంచి మహిళల ప్రీమియర్ లీగ్ ప్రారంభం కానుంది. ఇందులో స్మృతి మంధాన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు సారథ్యం వహించనుంది.మహిళల ప్రీమియర్ లీగ్ మొదటి మ్యాచ్‌లోనే ఆసక్తికర పోరు జరగనుంది. జనవరి 9న యల్ ఛాలెంజర్స్ బెంగళూరు(స్మృతి మంధాన), ఇండియన్స్ (హర్మన్‌ప్రీత్ కౌర్) జట్లు తలపడనున్నాయి. టీమిండియా కెప్టెన్, స్ కెప్టెన్ తలపడనుండటంతో ఈ మ్యాచ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# రోల్ బాల్ వరల్డ్ కప్ విజేతగా భారత్!



రోల్ బాల్ వరల్డ్ కప్‌లో భారత పురుషుల, మహిళల జట్లు విజేతగా నిలిచాయి. దుబాయ్ వేదికగా జరిగిన ఈ టోర్నీ ఫైనల్లో భారత పురుషుల జట్టు 11-10 తేడాతో, మహిళల జట్టు 3-2 తేడాతో కెన్యా పురుషుల, మహిళల జట్లను ఓడించాయి. ఈ గెలుపుతో ప్రపంచకప్ టైటిల్స్‌ను ముద్దాడాయి.ఆసాంతం ఉత్కంఠగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కెన్యా భారత పురుషుల జట్టుకు గట్టి పోటీనిచ్చింది. ఒక దశలో భారత్ వెనుకంజలో నిలిచినప్పటికీ.. పుంజుకుని ఈ విజయాన్ని కైవసం చేసుకుంది. ఇది భారత పురుషుల జట్టుకు 5వ ప్రపంచకప్ టైటిల్. మహిళలకు మూడో ప్రపంచకప్ టైటిల్. ఈ మెగా ఈవెంట్‌లో భారత్, కెన్యా, పోలాండ్, అర్జెంటీనా, సౌదీ అరేబియా, పాకిస్థాన్ వంటి దేశాలు పాల్గొన్నాయి.2023లో పూణేలో జరిగిన ప్రపంచకప్‌లో కెన్యా చేతిలో ఎదురైన ఓటమికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఈసారి దుబాయ్ గడ్డపై భారత్ రెండు విభాగాల్లోనూ క్లీన్ స్వీప్ చేసింది. భారత మూలాలున్న ఈ క్రీడలో మన జట్లు ప్రపంచ స్థాయి ఆధిపత్యాన్ని చెలాయించాయి. భారత పురుషుల జట్టు విజయంలో రోహన్ దాభాడే, హితేష్ సింగ్, యష్ రాశియా, హర్షల్ ఘుగే కీలక పాత్ర పోషించాడు.రోలా బాల్ అనేది భారత్‌లో పుట్టి వినూత్నమైన క్రీడ. సింపుల్‌గా చెప్పాలంటే.. బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, రోలర్ స్కేటింగ్ కలిసిన ఆట. ఈ క్రీడలో ఆటగాళ్ళు రోలర్ స్కేట్స్ ధరించి, బంతిని డ్రిబ్లింగ్ చేస్తూ ఎదుటి జట్టు గోల్ పోస్ట్‌లోకి పంపాలి. ప్రతి జట్టులో 12 మంది ఆటగాళ్ళు ఉంటారు. కానీ మైదానంలో ఒకేసారి 6 మంది మాత్రమే ఆడతారు. ఇందులో ఒక గోల్ కీపర్ ఉంటాడు.ఆటగాళ్ళు స్కేటింగ్ చేస్తూ బంతిని చేత్తో పట్టుకుని బాస్కెట్ బాల్ తరహాలో డ్రిబ్లింగ్ చేయాలి. బంతిని ఒక చేత్తో లేదా రెండు చేతులతో పాస్ చేయవచ్చు. కానీ గోల్ వేసేటప్పుడు మాత్రం ఒక చేయి మాత్రమే ఉపయోగించాలి. నిర్ణీత సమయంలో ఏ జట్టు ఎక్కువ గోల్స్ చేస్తే ఆ జట్టు విజేతగా నిలుస్తుంది. భారత్‌లో పుట్టిన ఈ క్రీడను ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా 50కి పైగా దేశాల్లో ఆడుతున్నారు.

# మూడో టెస్ట్‌లోనూ ఆస్ట్రేలియా జోరు

## ఇంగ్లండ్ 68 ఓవర్లలో 8 వికెట్లకు 213 పరుగులు



ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో భాగంగా అడిలైడ్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లోనూ ఆస్ట్రేలియా పట్టుబిగించింది. ముందుగా బ్యాటింగ్‌లో సత్తా చాటిన ఆసీస్.. ఆ తర్వాత బౌలింగ్‌లోనూ చెలరేగింది. దాంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ 68 ఓవర్లలో 8 వికెట్లకు 213 పరుగులు చేసింది. కెప్టెన్ బెన్ స్టోక్స్(45 బ్యాటింగ్)తో పాటు జోఫ్రా ఆర్చర్(30 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. హ్యారీ బ్రూక్(45) పర్వాలేదనిపించగా.. మిగతా బ్యాటర్లు నిరాశపర్చారు. ఆసీస్ బౌలర్లలో ప్యాట్ కమిన్స్ మూడు వికెట్లు తీయగా.. స్కాట్ బోలాండ్, నాథన్ లయన్ రెండేసి వికెట్లు తీసారు. కామెరూన్ గ్రీన్‌కు ఒక వికెట్ దక్కింది.అంతకుముందు 326/8 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన ఇంగ్లండ్.. 91.2 ఓవర్లలో 371 పరుగులకు కుప్పకూలింది. ఓవర్‌నైట్ బ్యాటర్లలో అలెక్స్ క్యారీ(106) త్వరగానే ఔటవ్వగా.. మిచెల్ స్టార్క్(54) హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. నాథన్ లయన్(9) విఫలమవ్వగా.. స్కాట్ బోలాండ్(14 నాటౌట్) అజేయంగా నిలిచాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్(5/53) ఐదు వికెట్లు తీయగా.. బ్రైడన్ కార్స్, విల్ జాక్స్ రెండేసి వికెట్లు పడగొట్టారు. జోష్ టంగ్‌కు ఓ వికెట్ దక్కింది. ఇంగ్లండ్ ఇంకా 158 పరుగుల వెనుకంజలో ఉంది. అద్భుతం జరిగితే తప్పా ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ పుంజుకునే అవకాశాలు కనిపించడం లేదు. ఇప్పటికే ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ 0-2తో వెనుకంజలో నిలిచింది. మరోవైపు డీఆర్ఎస్ విషయంలో తీవ్ర దుమారం రేగింది. సాంకేతిక లోపం కారణంగా ఆస్ట్రేలియా బ్యాటర్ అలెక్స్ క్యారీ ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న అతను ఏకంగా శతకంతో చెలరేగాడు. ఇది ఇంగ్లండ్ జట్టుకు తీవ్ర నష్టం చేసింది.అలెక్స్ క్యారీ సెంచరీతో తొలి రోజు ఆటలో ఆసీస్ ఆధిపత్యం చెలాయించింది. మొదటి రోజు ఆట అనంతరం అలెక్స్ క్యారీ డీఆర్ఎస్ వివాదాంపై స్పందించాడు. తాను ఔటయ్యాననే విషయం తెలుసని, అంపైర్ నాటౌట్ ఇవ్వడంతో బ్యాటింగ్ కొనసాగించి సెంచరీ సాధించానని చెప్పాడు. ఈ వ్యాఖ్యలు మరింత అగ్గిని రాజేసాయి. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ 94 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన అలెక్స్ క్యారీతో కలిసి ఉస్మాన్ ఖవాజా జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. అయితే జోష్ టంగ్ వేసిన 63వ ఓవర్ తొలి బంతి అలెక్స్ క్యారీ బ్యాట్‌ను తాకుతూ వికెట్ కీపర్ చేతిలో పడింది. ఫీల్డ్ అంపైర్ నాటౌట్ ఇచ్చాడు. బ్యాట్‌ను బంతి తాకిన శబ్దం స్పష్టంగా వినిపించింది. దాంతో ఇంగ్లండ్ రివ్యూకి వెళ్లింది. కానీ స్నికో మీటర్ టెక్నాలజీలో బంతి బ్యాట్‌ను తాకినట్లు తేలలేదు. బంతి బ్యాట్‌కు దూరంగా ఉన్నప్పుడు స్నికో మీటర్‌లో గీత వచ్చింది. దగ్గరగా ఉన్నప్పుడు మాత్రం ఎలాంటి మార్క్ చూపించలేదు. రిప్లేతో పాటు స్నికో మీటర్‌లో స్పష్టత లేకపోవడంతో థర్డ్ అంపైర్.. ఫీల్డ్ అంపైర్ నిర్ణయానికి కట్టుబడి నాటౌట్ ఇచ్చాడు. అయితే టెక్నాలజీ లోపం కారణంగానే ఈ తప్పిదం జరిగిందని తొలి రోజు ఆట అనంతరం తేలింది. ఈ మ్యాచ్ టెక్నాలజీ విభాగాన్ని నిర్వహిస్తున్న బీబీజీ స్పోర్ట్స్ కంపెనీ తమ తప్పుకు క్షమాపణలు చెప్పింది. 'అలెక్స్ క్యారీ బ్యాట్‌కు బంతి తగిలింది వాస్తవమే. ఆ సమయంలో మా స్నికో ఆపరేటర్ పొరపాటున బ్యాట్స్‌మన్ వైపు ఉన్న స్టంప్ మైక్‌ను కాకుండా బౌలర్ వైపు ఉన్న మైక్‌ను ఎంచుకున్నాడు. దాంతో ఆడియోలో లోపడం ఏర్పడింది. ఈ తప్పిదానికి మేం బాధ్యత వహిస్తాం.'అని స్పష్టం చేసింది.

# గాలి కాలుష్యం వల్లే మ్యాచ్ రద్దయ్యింది

## పొగ మంచు కారణం కాదు

## సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖేల్ యాదవ్

భారత్, సౌతాఫ్రికా మధ్య నాలుగో టీ20 రద్దుకు పొగ మంచు కారణం కాదని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖేల్ యాదవ్ అన్నారు. గాలి కాలుష్యం వల్లే మ్యాచ్ రద్దయ్యిందని చెప్పారు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా లక్నో వేదికగా బుధవారం జరగాల్సిన మ్యాచ్ పొగమంచు కారణంగా రద్దయిన సంగతి తెలిసిందే. టాస్ సమయానికే మైదానాన్ని పొగమంచు కమ్మేయడంతో పలు మార్లు మైదానాన్ని పరిశీలించి, విజిబిలిటిని పరీక్షించిన అంపైర్లు చివరకు మ్యాచ్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ వ్యవహారంపై స్పందించిన అఖిలేష్ యాదవ్.. బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఢిల్లీ కాలుష్యం లక్నోకు చేరడంతోనే మ్యాచ్ రద్దయ్యిందని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. 'ఢిల్లీ కాలుష్యం ఇప్పుడు లక్నోకు చేరుకుంది. అందుకే లక్నోలో జరగాల్సిన అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ రద్దయ్యింది. ఈ మ్యాచ్ రద్దుకు మంచు కారణం కాదు. విషపూరితమైన గాలి కాలుష్యం.లక్నోలో స్వచ్ఛమైన గాలి కోసం మేం ఏర్పాటు చేసిన పార్కులను కూడా బీజేపీ నాశనం చేసింది. పార్కుల్లో అనవసరమైన కార్యక్రమాలు నిర్వహించి వాటిని దెబ్బతీసింది. మానవులతో పర్యవరణానికి బిజేపీ శ్రేయస్కారం కాదు. లక్నోలో ఉంటే మాస్క్ ధరించండి'అని అఖిలేష్ యాదవ్ ట్వీట్ చేశారు.పొగమంచుతో పాటు మైదానం గాలి నాణ్యత దారుణంగా పడిపోవడంతో టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా మాస్క్ ధరించి కనిపించాడు. కాసేపు మైదానంలో ప్రాక్టీస్ చేసిన భారత ఆటగాళ్లు ఆ తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌కు పరిమితమయ్యారు. రాత్రి 9.30 గంటలకు చివరిసారిగా మైదాన్ని పరిశీలించిన అంపైర్లు.. మ్యాచ్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ మ్యాచ్ రద్దవ్వడంపై ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీసీసీఐపై మండిపడుతున్నారు. పొగమంచు కురిసే ప్రదేశాల్లో మ్యాచ్‌లు ఎందుకని, సౌత్ ఇండియాలో చాలా మైదానాలు అనుకూలంగా ఉన్నాయని అసహనం వ్యక్తం చేస్తున్నారు. తమ టికెట్ డబ్బులు రిటర్న్ చేయాలని ప్రేక్షకులు కోరుతున్నారు. ఈ ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ 2-1తో ఆధిక్యంలో కొనసాగుతుంది. ఆఖరి మ్యాచ్ శుక్రవారం అహ్మదాబాద్ వేదికగా జరగనుంది. ఈ మ్యాచ్ గెలిచి సిరీస్ కైవసం చేసుకోవాలనే పట్టుదలతో భారత్ ఉంది.







# నార్త్‌లో మ్యాచ్‌లు నిర్వహించొద్దు

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎంపీ శశి థరూర్

ఉత్తర భారతదేశంలో డిసెంబర్ మధ్య నుంచి జనవరి మధ్య వరకు తీవ్ర పొగమంచు సమస్య ఉండటంతో ఆ కాలంలో అక్కడ అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించొద్దని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎంపీ శశి థరూర్ బీసీసీఐని కోరారు. ఆ సీజన్‌లో మ్యాచ్‌లు పెడితే అభిమానులు తీవ్ర నిరాశకు గురవుతారని, ఇది క్రికెట్ ప్రేమికులను మోసం చేసినట్టేనని ఆయన వ్యాఖ్యానించారు.ఉత్తర్?ప్రదేశ్?లోని లఖ్?నవూలో బుధవారం జరగాల్సిన భారత్ - దక్షిణాఫ్రికా మధ్య నాలుగో టీ20 మ్యాచ్ తీవ్ర పొగమంచు కారణంగా టాస్ కూడా వేయకుండానే రద్దుకావడంపై థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎకానా స్టేడియాన్ని దట్టమైన పొగమంచు కమ్మేయడంతో ఆట కొనసాగించడం అసాధ్యమైంది. దీనితో ఉత్తర భారతంలో శీతాకాలంలో మ్యాచ్‌ల షెడ్యూలింగ్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.పార్లమెంట్ హౌస్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన శశి థరూర్ మాట్లాడుతూ, "డిసెంబర్ మధ్య నుంచి జనవరి మధ్య వరకు ఉత్తర భారతంలోని చాలా ప్రాంతాల్లో పొగమంచు సాధారణమే. ఆ సమయంలో బంతి కూడా కనిపించని పరిస్థితి ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో క్రికెట్ మ్యాచ్‌లు ఎలా నిర్వహిస్తారు?" అని ఆయన ప్రశ్నించారు. "నిన్న దేశం మొత్తం నిరాశకు గురైంది. భారత్ - దక్షిణాఫ్రికా మ్యాచ్ చూడాలని ఎదురు చూసిన అభిమానులు తీవ్రంగా బాధపడ్డారు. కాబట్టి నా వాదన ఒక్కటే. ఈ కాలంలో మ్యాచ్‌లను దక్షిణ భారతంలో నిర్వహించాలి" అని థరూర్ సూచించారు. "నా నియోజకవర్గమైన తిరువనంతపురంలో అద్భుతమైన స్టేడియం ఉంది. మేమంతా సిద్ధంగా ఉన్నాం. ఇక్కడ వాతావరణ పరిస్థితులు చాలా అనుకూలంగా ఉంటాయి. ఇక్కడికి వచ్చి మ్యాచ్‌లు ఆడండి" అని ఆయన అన్నారు. డిసెంబర్ చివర్లో మహిళల క్రికెట్ జట్టు తిరువనంతపురంలో ఆడబోతోందని గుర్తుచేసిన థరూర్, షెడ్యూలింగ్ చేస్తూ వాతావరణ పరిస్థితులను బీసీసీఐ తప్పకుండా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు."కేరళతో పాటు దక్షిణ భారతంలోని ఇతర ప్రాంతాల్లో ఈ తరహా పొగమంచు సమస్య ఉండదు. కాబట్టి డిసెంబర్ మధ్య నుంచి జనవరి మధ్య వరకు ఉత్తర భారతంలో మ్యాచ్‌లు వద్దు క్రికెట్ అభిమానులను మోసం చేయొద్దు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై బుధవారం రాత్రి సోషల్ మీడియా వేదిక ఎక్స్?లో కూడా థరూర్ పోస్టు చేశారు. లఖ్?నవూలో ఏక్యూఐ 411గా ఉండగా, తిరువనంతపురంలో కేవలం 68 మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. "పొగమంచు కారణంగా మ్యాచ్ ప్రారంభించలేకపోయారు. ముందే తిరువనంతపురంలో షెడ్యూల్ చేసి ఉంటే సమస్యే ఉండేది కాదు" అని ఆయన విమర్శించారు. ఇదిలా ఉండగా, పార్లమెంట్‌లో శశి థరూర్‌తో పాటు బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా మధ్య ఈ అంశంపై ఆసక్తికర చర్చ జరిగింది. డిసెంబర్ 15 నుంచి జనవరి 15 మధ్య మ్యాచ్‌ల షెడ్యూలింగ్‌పై మరింత జాగ్రత్త అవసరమని శుక్లా అంగీకరించారు. "ఈ కాలంలో తరచూ వాతావరణ సమస్యలు ఎదురవుతున్నాయి. కాబట్టి షెడ్యూలింగ్‌లో ఎక్కువ శ్రద్ధ పెట్టాలి" అని ఆయన తెలిపారు.దీనికి స్పందించిన థరూర్, జనవరిలో జరిగే మ్యాచ్‌లను కేరళకు మార్చాలని సూచించారు. అయితే ఇది కేవలం కేరళకే సంబంధించిన అంశం కాదని శుక్లా స్పష్టం చేశారు. "బీసీసీఐ రొటేషన్ పాలసీ ప్రకారం కేరళకు ఇప్పటికే మ్యాచ్‌లు వస్తున్నాయి" అని ఆయన చెప్పారు. థరూర్ మళ్లీ తన వాదనను కొనసాగించగా, అయితే అన్ని మ్యాచ్‌లను కేరళకే మార్చేస్తామంటూ శుక్లా సరదాగా వ్యాఖ్యానించారు.





# హద్దుమీరిన అభిమానం

## నిధి అగర్వాల్‌కు చేదు అనుభవం

కొన్నిసార్లు అభిమానం హద్దులు దాటితే అది అభిమానంగా కాకుండా వేధింపుగా మారుతుంది. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో కొంతమంది అభిమానుల ప్రవర్తనపై ఇప్పటికే తీవ్ర విమర్శలు వస్తున్నాయి. తాజాగా ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' హీరోయిన్ నిధి అగర్వాల్‌కు ఇలాంటి షాకింగ్ అనుభవమే ఎదురైంది. ఆమెను చుట్టుముట్టిన అభిమానులు తోసేసుకుంటూ హీరోయిన్‌పైకి ఎగబడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రభాస్ హీరోగా నటిస్తున్న హారర్ కామెడీ థ్రిల్లర్ 'రాజాసాబ్'లో ముగ్గురు హీరోయిన్లలో నిధి అగర్వాల్ ఒకరు. ఈ చిత్రంలోని 'సహన సహన' పాటను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని లూలూ మాల్‌లో సాంగ్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు నిధి అగర్వాల్‌తో పాటు మరో హీరోయిన్ రిధి కుమార్ కూడా హాజరయ్యారు. సాంగ్ లాంచ్ కార్యక్రమానికి భారీగా అభిమానులు తరలివచ్చారు. ఈవెంట్ జరుగుతున్నంతసేపూ స్టేజ్ ముందు గుమిగూడిన అభిమానులు తోసుకుంటూనే కనిపించారు. అయితే ఈవెంట్ ముగిసిన తర్వాత పరిస్థితి మరింత దారుణంగా మారింది. నిధి అగర్వాల్ బయటకు వెళ్లే సమయంలో ఒక్కసారిగా అభిమానులు ఆమెపైకి ఎగబడారు. తోసుకుంటూ ముందుకు రావడం, చేతులు వేయడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. సెక్యూరిటీ సిబ్బంది తీవ్రంగా శ్రమించడంతో చివరికి నిధి అగర్వాల్ కారులోకి ఎక్కగలిగింది. కారులో కూర్చోగానే ఆమె 'ఓ మై గాడ్' అంటూ షాక్‌కు గురైన దృశ్యాలు వీడియోల్లో కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా 2026 సంక్రాంతికి విడుదల కానుంది. జనవరి 9న థియేటర్లలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

# రవితేజ మూవీకి చిరు వాయిస్ ఓవర్



మాస్ మహారాజా రవితేజ హీరోగా ఇటీవల చాలా చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో ఏ చిత్రం కూడా పెద్దగా ప్రేక్షకులని అలరించలేకపోయింది. ఇప్పుడు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన దర్శకుడు కిశోర్ తిరుమల దర్శకత్వంలో చేస్తున్న తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఇప్పటికే ఈ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తుండగా, ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు బలమైన ఎమోషన్ కూడా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో రవితేజ పాత్రను ప్రత్యేకంగా పరిచయం చేస్తూ మెగాస్టార్ చిరంజీవి తన స్వరంతో వాయిస్ ఓవర్ ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. సినిమాలో కీలకమైన సందర్భాల్లో రవితేజ పాత్ర గురించి వచ్చే వాయిస్ ఓవర్‌ను చిరంజీవి చెప్పనున్నారని, ఇది కథకు మరింత వెయిట్ పెంచడమే కాకుండా సినిమాపై బలమైన ముద్ర వేయబోతుందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. చిరంజీవి వాయిస్ ఓవర్ ఉండటం వల్లే సినిమాపై అంచనాలు మరో స్థాయికి చేరుకున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్, శాటిలైట్ హక్కుల డీల్స్ కూడా భారీ ధరకు పూర్తయ్యాయి. ప్రముఖ జీ గ్రూప్ ఈ సినిమా హక్కులను భారీ మొత్తానికి సొంతం చేసుకున్నట్లు సమాచారం. థియేట్రికల్ రిలీజ్ తర్వాత జీ5 ఓటీటీ ఎ÷-లాట్‌ఫామ్‌లో ఈ సినిమా స్ట్రీమింగ్‌కు రానుండగా, శాటిలైట్ ప్రసారాన్ని జీ తెలుగు మరియు జీ సినిమా ఛానల్స్ నిర్వహించనున్నాయి. జీ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే భీమ్స్ మ్యూజిక్‌పై ఉన్న క్రేజ్‌కు తోడు రవితేజ ఎనర్జీ, కిశోర్ తిరుమల కథనం కలిసి ఈ సినిమాను హిట్ ట్రాక్‌లో నిలబెడతాయనే నమ్మకం వ్యక్తమవుతోంది. ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు మాస్ ప్రేక్షకులను కూడా ఆకట్టుకునే అంశాలతో 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సిద్ధమవుతోందని, రిలీజ్ దగ్గరపడే కొద్దీ ఈ సినిమాపై అంచనాలు మరింత పెరుగుతున్నాయని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.





# దారుణంగా ట్రీట్ చేశారు.. డబ్బులివ్వలేదు..

సినీరంగంలో నటీనటులుగా గుర్తింపు తెచ్చుకున్న తారలు.. కెరీర్ మొదట్లో ఎన్నో అవమానాలు భరించినవారే. ఇప్పుడు ఓ హీరోయిన్ సైతం తన మొదటి సినిమా రోజులను గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో తమతో ఎంతో దారుణంగా ప్రవర్తించారని.. అందుకే ఆ సినిమాను తాను మర్చిపోవాలనుకుంటున్నట్లు తెలిపారు. సినీరంగంలో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న బాలీవుడ్ హీరోయిన్ రాధిక ఆప్టే. దాదాపు రెండు దశాబ్దాలుగా సినీరంగంలో రాణిస్తుంది. 2005లో వాహ్ లైఫ్ ఓతో ఐసీ సినిమాతో నటిగా తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత తెలుగు, హిందీ భాషలలో ఎన్నో సినిమాల్లో నటించింది. తాజాగా తన తొలి చిత్రం రోజులను గుర్తుచేసుకుంది. తన మొదటి సినిమా నిర్మాతలు తనకు డబ్బులు ఇవ్వలేదని అన్నారు. తన తల్లితో కలిసి ఒప్పందంపై సంతకం చేయమని అడిగినప్పుడు.. ఊర్మిళ మటోండ్కర్ వంటి స్టార్ హీరోయిన్ కూడా ఒప్పందంపై సైన్ చేయలేదని అన్నారని.., ఆమె సంతకం చేసిందో లేదో నాకు తెలియదు, కానీ వారు మాతో భయంకరంగా ప్రవర్తించారని అన్నారు. మహేష్ మంజ్రేకర్ గొప్ప వ్యక్తి. అందుకే నా సినిమాను మర్చిపోవడానికి ఇష్టపడతాను. ఆ టీంలో ఉన్న ఆయన నన్ను పిలిచి ఛాన్స్ ఇస్తానని అన్నారు అని గుర్తుచేసుకుంది. మొదటి సినిమాలో నేను బ్రెయిన్ సర్జన్ అనే నాటకం వేస్తున్నాను. అది మంచి నాటకం. మేము రాష్ట్ర పోటీలో అవార్డు గెలుచుకున్నాము. మహేష్ మంజ్రేకర్ న్యాయనిర్ణేతలలో ఒకరు. నాటకం ముగిసిన తర్వాత ఆయన నాకు ఫోన్ చేసి ఛాన్స్ ఇస్తానని అన్నారు అంటూ చెప్పుకొచ్చింది.



# అల్లు అర్జున్ సిస్టర్‌గా మృణాల్ ఠాకూర్?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కబోయే భారీ చిత్రంపై బన్నీ ఫ్యాన్స్‌తో పాటు సినీ ఇండస్ట్రీలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచే అధికారిక అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో క్రేజీ టాక్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ కీలక పాత్రలో కనిపించనున్నట్టు ఇప్పటికే వార్తలు వచ్చాయి. అయితే తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, మృణాల్ ఠాకూర్ ఈ సినిమాలో అల్లు అర్జున్‌కు సిస్టర్ రోల్‌లో నటించబోతున్నారట. ఈ పాత్ర కథలో చాలా కీలకమైనదిగా, బలమైన ఎమోషనల్ టోన్‌తో సాగుతుందని టాక్. అన్న-చె÷-లెలెల మధ్య బంధం, భావోద్వేగాలను అట్లీ తన మార్క్ స్టైల్‌లో చూపించబోతున్నాడని, ఈ పాత్ర ప్రేక్షకులను బాగా కనెక్ట్ చేస్తుందని అంటున్నారు. అయితే ఇది అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. నిజంగా మృణాల్ సిస్టర్ రోల్‌లో కనిపిస్తారా? లేక మరో షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌లో వస్తారా? అన్నది వేచి చూడాల్సిందే.ఇక ఈ సినిమాకు సంబంధించిన మరో హైలైట్ ఏమిటంటే.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పడుకోణె ఇందులో మెయిన్ హీరోయిన్‌గా నటించనుండగా, జాన్వీ కపూర్ మరో కీలక హీరోయిన్ పాత్రలో కనిపించనుంది. ఒకే సినిమాలో ఇంతమంది స్టార్ హీరోయిన్లు ఉండటం వల్ల ఈ ప్రాజెక్ట్‌పై మరింత క్రేజ్ పెరుగుతోంది.కథ విషయానికి వస్తే.. మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో ఓ డాన్ చుట్టూ తిరిగే పవర్‌ఫుల్ కథను అట్లీ సిద్ధం చేశాడట. యాక్షన్, ఎమోషన్, డ్రామా అన్నీ సమపాళ్లలో ఉండేలా స్క్రిప్ట్‌ను రూపొందించినట్టు సమాచారం. అల్లు అర్జున్‌ను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా, ఒక కొత్త షేడ్స్ ఉన్న పాత్రలో చూపించేందుకు అట్లీ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు తెలుస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ వ్యాల్యూస్ విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా, హాలీవుడ్ రేంజ్‌లో సినిమాను తెరకెక్కించేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారట. అంతేకాదు, ఈ సినిమాలో కొన్ని ప్రత్యేక గెస్ట్ రోల్స్ కూడా ఉ ఒడబోతున్నాయని టాక్. వాటి కోసం అట్లీ పలువురు స్టార్ నటులను సంప్రదించనున్నారని సమాచారం. ఆ గెస్ట్ రోల్స్‌లో ఎవరు కనిపిస్తారన్నది మరో ఆసక్తికర అంశంగా మారింది.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463